



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 22 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం | 28 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## మోదీపై రఘురామ్ ప్రశంసలు



న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ మాజీ రిజర్వు బ్యాంక్ గవర్నర్ రఘురామ్ రాజన్ ఎల్లప్పుడూ భారత ఆర్థిక వ్యవస్థపై తన ఆలోచనలను పంచుకుంటారని మనందరికీ

మిగతా 2లో..


## ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో విబేధాలు..?



హర్యానా : హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు నెలకొన్నాయి. టికెట్ల కేటాయింపుల విషయంలో కుమ్ములాటలు తారాస్థాయికి చేరాయి. ఈ అసమ్మతి ప్రధానంగా

మిగతా 2లో..

## యూఎస్‌లో గన్ కల్చర్



వాషింగ్టన్ : వీకెండ్ వచ్చిందంటే.. ఏ మూల తుపాకీ చప్పుళ్లు వినిపిస్తాయో అనే టెన్షన్ నిత్యం ఉంటుందని అంటుం టారు. అమెరికాలో గన్ కల్చర్ ఏ స్థాయిలో ఉందనేది తెలిసిన విష యమే. అమెరికాలో నిత్యం ఏదో ఓ మూల కాల్పుల శబ్దం వినిపిస్తూనే ఉంటుంది. ఫలితంగా

మిగతా 2లో..

### ఎప్పుడూ చూడని రాక్షస రాజ్యం

# నడుస్తోంది

**నా మతం మానవత్వం... మానవత్వం మంటగలుస్తోంది**

**తిరుమల పర్యటన రద్దులో భాగంగా కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడిన వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి**



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తిరుమల పర్యటన రద్దయింది. ఆయన ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల నూనెలు, కొవ్వులు కలిశాయనే ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను నియమించింది. ఈ నేపథ్యంలో జగన్ తిరుమల పర్యటనకు రావాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 27 సాయంత్రం 4 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు

మిగతా 2లో..

### జగన్‌ను తిరుమల రావద్దని

# ఎవరన్నారు?



- భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి కాబట్టి
- లా అండ్ ఆర్డర్ బ్రేక్ అవకుండా సెక్షన్ 30ని అమలు
- పర్యటన పెట్టుకోవడం మళ్లీ రద్దు చేసుకోవడంలో మతలబు ఏంటో ?
- శాసనసభ్యులే చట్టాలను గౌరవించకపోతే ఎలా ?: జగన్‌కి బాబు స్ట్రాంగ్ కౌంటర్

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీలో సీఎం చంద్రబాబు మాజీ సీఎం జగన్ ల మధ్య రాజకీయ రచ్చ సాగుతూనే ఉంది. అది లడ్డూ ప్రసాదం కల్తీ నెయ్యి విషయం దాటి ఇపుడు డిక్లరేషన్ దాకా వచ్చింది. తనను తిరుమల రాకుండా అడ్డుకుంటున్నారు ఇది రాక్షస ప్రభుత్వం అని జగన్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి చంద్రబాబుని విమర్శించారు. ఆ వెంటనే చంద్రబాబు మీడియా

మిగతా 2లో..



### చిరుత పులితో సోషల్ మీడియాలో

# చెలగాటం

**అదిగో పులి అంటే ఇదిగో తోక అంటున్నారు**

**షికార్లు చేస్తున్న పుకార్లు.. భయాందోళనలో ప్రజలు**

**చొప్పెల్ల, కడియం ఆవ, దుళ్ల, ఏడిద వచ్చిందంటూ హడావుడి**



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : సోషల్ మీడియా వల్ల ఎంత మంచి జరుగు తుందో అంతే చెడు కూడా జరుగుతుందనే

మిగతా 2లో..

## ముంపు నివారణకు సిటీ ఎమ్మెల్యే, నగర కమిషనర్ యాక్షన్ ప్లాన్ వేయాలి



4వ పేజీలో

### వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై

## కేంద్రం బిగ్ న్యూస్




న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : నష్టాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించాలని తీసుకున్న నిర్ణయాన్ని సమీక్షించేందుకు సిద్ధమవుతోంది. ఓవైపు ముడిసరుకు కొరత, మరోవైపు శాశ్వత గనుల కేటాయింపు లేకపోవడంతో

మిగతా 2లో..

## 'చిన్నమ్మ'కు ఉద్వాసన తప్పదా?



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో ఆమె తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నుంచి బీజేపీ తరపున ఎంపీగా విజయం సాధించారు. ప్రస్తుత ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి పార్టీ అధిష్ఠానం ఉద్వాసన పలకనుందని టాక్ నడుస్తోంది. ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో ఆమె తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నుంచి బీజేపీ తరపున ఎంపీగా విజయం సాధించారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య పొత్తు కుదరడంలో పురందేశ్వరి సైతం కీలక పాత్ర పోషించారు. ఈ విషయాన్ని స్వయంగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఇటీవల ఎన్డీయే శాసనసభ్యుల సమావేశంలో వెల్లడించారు. పురందేశ్వరి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుగా లేకుంటే ఈ పొత్తు సాధ్యపడేది

మిగతా 2లో..

## టీడీపీలోకి విజయసాయిరెడ్డి

**బాంబుపేల్చిన టీడీపీ నేత!**



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. కేవలం 11 అసెంబ్లీ స్థానాలు, 4 ఎంపీ స్థానాలను మాత్రమే గెలుచుకుంది. ఈ నేపథ్యంలో వైసీపీకి రాజీనామాలు చేసే నేతల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటికే పలువురు ఎమ్మెల్సీలు,

మిగతా 2లో..

## వైసీపీ దెబ్బతో సెంట్రల్ జైలుకు వెంకటరెడ్డి



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డిని విచారణ చేసిన ఏసీబీ అధికారులు ఆయన నుండి సమాచారం రాబట్టారని తెలిసింది. తరువాత వెంకటరెడ్డిని విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచారు. కేసు వివరాలు తెలుసుకున్న ఏసీబీ ప్రత్యేక కోర్టు గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డిని అక్టోబర్ 10వ తేదీ వరకు రిమాండ్ కు తరలించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 11వ తేదీన వెంకటరెడ్డిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఇదే కేసులో జీసీకేసీ ప్రతిమ సంస్థ,

మిగతా 2లో..

## తిరుమల లడ్డూపై సుప్రీంకోర్టు సుమోటో విచారణ



**సీజేఐకి పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల లేఖ..!**

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ కల్తీ జరిగిందన్న ఆరోపణలపై రాజకీయ మాటల యుద్ధం సాగుతోంది. కూటమి వర్సెస్ వైసీపీగా సాగుతున్న ఈ విమర్శలు, ప్రతి విమర్శలపై కొన్ని రోజులుగా పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల మండిపడుతున్నారు. ఇవాళ ఆమె లడ్డూ వ్యవహారంలో తప్పు ఎవరిదో తేల్చేందుకు సుమోటోగా సుప్రీంకోర్టు దీనిపై విచారణ జరపాలని కోరుతూ ఛీఫ్ జస్టిస్‌కు

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## మోదీపై రఘురామ్ ప్రశంసలు

తెలిసిందే. ఈ క్రమంలో చాలాసార్లు దేశంలో యువతకు తగిన స్థాయిలో ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం చేపడుతున్న అనేక చర్యలపై తన విశ్లేషణను వెల్లడిస్తూనే ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా మోదీ సర్కార్ చేపట్టిన చర్యలను కొనియాడారు. గత 10 ఏళ్లలో మౌలిక సదుపాయాల రంగంలో మోదీ ప్రభుత్వం చేసిన కృషిని రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తాజాగా ప్రశంసించారు. దేశానికి కీలకమైన ఈ రంగంలో భారత్ బాగా పనిచేసిందని అన్నారు. అయితే ఇదే క్రమంలో దేశీయ ఉత్పత్తి, ఉద్యోగ కల్పనను ప్రోత్సహించడానికి ఇతర రంగాల్లో మరిన్ని ప్రయత్నాలు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత తరుణంలో కేంద్రం ప్రభుత్వం వస్తుసేవల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టాలని సూచించారు. ఈ పని సరిగ్గా చేయటం చాలా ముఖ్యమన అడుగుగా రాజన్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కార్ చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమ ఉద్దేశం మంచిదేనని ఈ సందర్భంగా రాజన్ పేర్కొన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో మనం చాలా చేశామని అనుకుంటున్నాను. ఇతర ప్రాంతాల్లో అవసరమైన చర్యల గురించి ప్రభుత్వం తన విమర్శకుల నుంటి సమాచారాన్ని సేకరించి తదనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం గురించి రాజన్ నొక్కి చెప్పారు. దీనిపై దృష్టి సారిస్తే మేక్ ఇన్ ఇండియా కాన్సెప్ట్ బలపడుతుందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ దశాబ్దంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా.. అలాగే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారటానికి 7 శాతం వృద్ధి రేటు సరిపోతుందా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. 7 శాతం చొప్పున వృద్ధి సాధిస్తే జర్మనీని వెనక్కి నెట్టివేస్తామని రాజన్ అన్నారు.

## ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో విబేధాలు..?

మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, పార్లమెంటు సభ్యురాలు , దళిత నాయకురాలు కుమారి సెల్జాలకు నెలకొంది. వీరి మధ్య విబేధాలు పార్టీ ఐక్యతను దెబ్బతీసేలా ఉందని హస్తం నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా ఎవరు నాయకత్వం వహిస్తారనే దానిపై పార్టీలో అంతర్గత విబేధాలకు కారణమని తెలుస్తోంది. అటు పార్టీలో నెలకొన్న అంతర్గత విబేధాలు కాంగ్రెస్ అధిష్టానం దృష్టి పెట్టింది. కీలకమైన ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థి ఎవరన్నదానిపై ఆచితూచి అడుగులు వేస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి అభ్యర్థత్వంపై ఎన్నికలు ముగిసే వరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు. అటు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. వ్యక్తిగత ఆశయాలపై కాకుండా, పార్టీ ఐక్యతను కాపాడుకోవడం వంటి సమిష్టి లక్ష్యాలపై దృష్టి పెట్టాలన్నారు. అధికారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా మల్లికార్జున్ ఖర్గేతో పాటు భూపిందర్ సింగ్ హుడా నిలబడి పార్టీ శ్రేణుల్లో ఐక్యతను ప్రదర్శించారు. గతంలో పార్టీని ఇబ్బందులకు గురిచేసిన విభజన ఆపదలను నివారించేందుకు విస్తృత వ్యూహంలో ముందుకెళ్తున్నారు. అటు రాహుల్ గాంధీ ఆసంధ్‌లో పార్టీ ప్రచారానికి సిద్ధమవుతున్నారు. సెల్జాకు విధేయుడైన అభ్యర్థి షంషేర్ సింగ్ గోగికి మద్దతు ఇస్తున్నారు. ఆదిత్య సూర్జేవాలాకు మద్దతుగా కైతాల్‌లో ఉన్నత స్థాయి సమావేశానికి రెడీ అయ్యారు. మరోవైపు కుమారి సెల్జాలో మరింత నిరాశ ఎక్కువగా కన్పిస్తుంది. ముఖ్యంగా టిక్కెట్ పంపిణీలో హుడా శిబిరానికి ప్రాధాన్యతనిచ్చినట్లు తన అనుచరులతో అన్నట్లు సమాచారం. ముఖ్యంగా జాట్ కమ్యూనిటీలో హుడా ప్రభావంతో పాటు దళితుల ఓట్లను కూడగట్టుకోవాల్సిన కీలకమైన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని టికెట్ల పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలలో అనుసరించిన విధానానికి అద్దం పడుతూ సమష్టి నాయకత్వానికి ఖర్గే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.

## యూఎస్‌లో గన్ కల్చర్

అమాయక పౌరులు మృతిచెందడమో.. తీవ్రంగా గాయపడటమో జరుగుతుంటుంది. ఇక వీకెండ్ వచ్చిందంటే.. ఏ మూల తుపాకీ చప్పుళ్లు వినిపిస్తాయో అనే టెన్షన్ నిత్యం ఉంటుందని అంటుంటారు. రోజు రోజుకీ విపరీతంగా పెరిగిపోతున్న ఈ గన్ కల్చర్ కారణంగా అమాయకపు పౌరులతో పాటు చిన్నారులు సైతం బలైపోతున్నారు. ఇటీవల చిన్నారులు సైతం ఈ కల్చర్ కి అలవాటుపడుతున్న కథనాలు తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. ఈ కల్చర్ కి అంతం పలకాలనే ఉద్దేశ్యంతో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కొత్త చట్టంపై సంతకాలు చేశారు. అవును... అమెరికాలో గన్ కల్చర్ నానాటికీ పెరిగిపోతున్న వేళ అధ్యక్షుడు జో బైడెన్ కొత్త చట్టంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ లో స్పందించిన ఆయన... అమెరికాలో వ్యాధులు, ప్రమాదాల కారణంగా మృతి చెందుతున్న చిన్నారుల కంటే.. తుపాకీల కారణంగా చోటుచేసుకుంటున్న మృతుల సంఖ్య ఎక్కువని అన్నారు. ఇదే సమయంలో... ఇది అత్యంత బాధాకరమైనది అని చెప్పిన యూఎస్ ప్రెసిడెంట్.. ఈ హింసను అంతం చేయడానికి తాను, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ కృషి చేస్తున్నట్లు తెలిపారు.. ప్రజలంతా తమతో చేతులు కలపాలని కోరారు. ఈ సందర్భంగా... ఈ తుపాకీ హింసను అరికట్టేందుకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై సంతకాలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా... ఎన్నికల కారణంగా ఆర్థిక కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు స్టాప్ గ్యాప్ బిల్లుపైనా బైడెన్ సంతకం చేశారు. ఈ బిల్లు ఆధారంగా డిసెంబరు 20 వరకూ ప్రభుత్వానికి నిధులు అందుతాయని తెలుస్తోంది. ఈ క్రమంలో అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ నిర్వహించిన పరిశోధన ప్రకారం... 2019 సుమారు 3,390 మంది పిల్లలు తుపాకీ కారణంగా మృతి చెందారు. వీరి సంఖ్య 2020 నాటికి 4,368 కి చేరగా.. 2021 నాటికి 4,752 గ ఉంది.

## నడుస్తోంది

తిరుమలకు చేరుకోవాల్సి ఉంది. రాత్రికి తిరుమలలోనే నిద్ర చేసి సెప్టెంబర్ 28న ఉదయం శ్రీవారిని దర్శించుకునేలా జగన్ ప్రోగ్రామ్ ఖరారైంది. అయితే జగన్ తిరుమల దర్శనానికి ముందు ఆయన నుంచి డిక్లరేషన్ తీసుకోవాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుమల దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్యమతస్తులు ఎవరైనా శ్రీవారి దర్శనానికి వచ్చే ముందు తప్పనిసరిగా తమకు శ్రీవారిపై అచంచల విశ్వాసం ఉందని పేర్కొంటూ డిక్లరేషన్ పై సంతకం చేయాల్సి ఉందన్నారు. మరోవైపు తిరుమల తిరుపతి దేవస్థానమ్స్ (టీటీడీ) అధికారులు సైతం జగన్ నుంచి డిక్లరేషన్ నుంచి తీసుకోవాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇంకోవైపు సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 24 వరకు తిరుపతిలో సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ర్యాలీలకు ఆస్కారం లేదని పోలీసులు ఆంక్షలు విధించారు. నిబంధనలు మీరితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు జగన్ తిరుమలకు వస్తే అడ్డుకోవడానికి పలు హిందూ సంఘాలు సైతం సిద్ధమయ్యాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అనవసరమైన గొడవలు, ఆందోళనలకు తావివ్వకూడదనే ఉద్దేశంతోనే జగన్ తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారని చెబుతున్నారు. మరోవైపు జగన్ శ్రీవారి దర్శనానికి వస్తే డిక్లరేషన్ పై సంతకం చేయాల్సి ఉంటుంది. సంతకం చేయడానికి ఇష్టపడకపోతే ఆయనను దర్శనానికి అనుమతించబోరని సమాచారం. ఈ నేపథ్యంలోనే జగన్ తన పర్యటనను రద్దు చేసుకున్నారని అంటున్నారు. కాగా తన పర్యటన రద్దుపై జగన్ మీడియాతో మాట్లాడతారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

పర్యటన రద్దుపై జగన్ ఏమన్నారంటే!

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తిరుమల తన పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకున్నారు. తిరుమల పర్యటనను రద్దు చేసుకోవడంపై మీడియాతో మాట్లాడుతూ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఎప్పుడూ చూడని రాక్షస రాజ్యం నడుస్తోందన్నారు. దైవ దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునే ప్రయత్నం చేయడం దేశంలో ఎప్పుడూ జరిగి ఉండదు అని నిప్పులు చెరిగారు. జగన్ తిరుమల పర్యటనకు అనుమతి లేదని తమ పార్టీ నేతలకు పోలీసులు నోటీసులు ఇస్తున్నారని జగన్ మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా బీజేపీ శ్రేణులను రప్పించి తనను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. లడ్డూల అంశాన్ని పక్కదారి పట్టించేందుకు డిక్లరేషన్ అంశాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. తిరుమల లడ్డూపై చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలని రుజువులు కనిపిస్తున్నాయన్నారు. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అసత్యాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రతను, శ్రీవారి ప్రసాదాన్ని రాజకీయం చేస్తున్నారు అని జగన్ ఆరోపణలు గుప్పించారు. జంతువుల కొవ్వుతో ప్రసాదాలు చేశారని అబద్ధాలు చెబుతున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆధారాలు చూపిస్తామన్నారు. టీటీడీలో 6 నెలలకు ఒకసారి టెండర్లు పిలవడం దశాబ్దాలుగా జరుగుతున్నదేనని గుర్తు చేశారు. తక్కువ రేటుకు కోట్ చేసిన వారికి టీటీడీ టెండర్ ఖరారు చేస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా జరుగుతున్న కార్యక్రమాన్ని వివాదాస్పదం చేస్తున్నారని మండిపడ్డారు. నెయ్యి క్వాలిటీని చెక్ చేయించాకే వాహనాలు తిరుమలకు వస్తాయని జగన్ తెలిపారు. టీటీడీ కూడా క్వాలిటీ చెక్ చేస్తోందని చెప్పారు. పరీక్షలో విఫలమైన వాహనాలను వెనక్కి పంపడం సాధారణమన్నారు. గతంలో టీడీపీ హయాంలో కూడా కొన్ని ట్యాంకర్లను వెనక్కి పంపించారని గుర్తు చేశారు. కల్తీ ప్రసాదాలను భక్తులు తిన్నట్టుగా దుష్ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. టీటీడీ బోర్డు సభ్యులుగా తీసుకోవాలని కేంద్రం, సీఎంలు సిఫారసు చేస్తారని చెప్పారు. టీటీడీ బోర్డు సభ్యులు ప్రముఖులు.. పారదర్శకంగా పనిచేస్తారని జగన్ తెలిపారు. కాగా జగన్ తిరుమల దర్శనానికి ముందు ఆయన నుంచి డిక్లరేషన్ తీసుకోవాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుమల దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్యమతస్తులు ఎవరైనా శ్రీవారి దర్శనానికి వచ్చే ముందు తప్పనిసరిగా తమకు శ్రీవారిపై అచంచల విశ్వాసం ఉందని పేర్కొంటూ డిక్లరేషన్ పై సంతకం చేయాల్సి ఉందన్నారు.

## జగన్‌ను తిరుమల రావద్దని

ముందుకు వచ్చారు. జగన్ చెప్పిన వాటిని ఆయన చేసిన విమర్శలను తాను ఖండించకపోతే ప్రజలకు విషయాలు తెలియవు అని అన్నారు. అందుకే తాను మాట్లాడాల్సి వస్తోందని అన్నారు. జగన్‌ని అసలు తిరుమల రావద్దు అని ఎవరు అన్నారు అని చంద్రబాబు ప్రశ్నించారు. రావద్దు అని ఎవరైనా నోటీసులు ఇచ్చారా అని అడిగారు. ఇస్తే చూపించాలని ఆయన కోరారు. తిరుమలలో కొన్ని పద్ధతులు ఉంటాయని వాటిని ఎవరైనా పాటించి తీరాల్సిందే అని అన్నారు. అంతే కాదు ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి కాబట్టి లా అండ్ ఆర్డర్ బ్రేక్ అవకుండా సెక్షన్ 30ని అమలు చేస్తున్నారు అని అన్నారు. జగన్ అన్ని మతాలను గౌరవిస్తాను అని అంటున్నారు. అలాంటపుడు ఆయన హిందూ మతాచారాలను గౌరవించాలి కదా అని అన్నారు. తాను క్రైస్తవుడిని అని ఆయన అంగీకరించినపుడు ఇంట్లో బైబిల్ చదువుకోవడం ఎందుకు చర్చికి కూడా వెళ్లవచ్చు కదా అని చంద్రబాబు ప్రశ్నించారు. డిక్లరేషన్ ఇమ్మని అధికారులు అడిగితే తన మతం మానవత్వం అంటున్నారు అని బాబు ఎద్దేవా చేశారు. జగన్ తిరుమల పర్యటన పెట్టుకోవడం మళ్లీ రద్దు చేసుకోవడంలో మతలబు ఏంటో తనకు తెలియదు అన్నారు. ఆయన పర్యటన రద్దుకు సాకులు ఏమి ఉన్నాయో కూడా తెలియదు అన్నారు. ఆయనకు డిక్లరేషన్ మీద సంతకం పెట్టడం ఇష్టం లేకపోతేనే తన పర్యటనను రద్దు చేసుకుని ఉండవచ్చు అని అన్నారు. గతంలో తాను సంతకం పెట్టలేదని, ఇపుడు కూడా పెట్టను అంటే ఎలా కుదురుతుందని అన్నారు. అప్పట్లో దౌర్జన్యంగా వెళ్లామని ప్రతీ సారీ అలా చేయడానికి కుదురుతుందా అదే శాశ్వతమైన అధికారం అనుకున్నారా అని నిలదీశారు. జగన్ విషయంలో ఇలా ఉంటే ప్రజలకు ఏమి జవాబు చెప్పగలమని అన్నారు. శాసనసభ్యులే చట్టాలను గౌరవించకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఇదిలా ఉండగా తిరుపతి స్వామి ప్రసాదంలో వాడే నెయ్యిలో కల్తీ జరిగింది అని ఎండీడీబీ రిపోర్టు ఇస్తే దానినే తప్పు పడుతున్నారు అని జగన్ మీద ఫైర్ అయ్యారు. అందులో నుంచే నాలుగు ట్యాంకర్ల నెయ్యిని వాడారని బాబు చెప్పారు. జగన్ అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నరు. భక్తుల మనోభావాలతో ఆడుకునే హక్కు మీకు ఎవరు ఇచ్చారని చంద్రబాబు ప్రశ్నించారు. గతంలో జగన్ సీఎం గా ఉండగా రామతీర్థంలో విగ్రహాల మీద దాడి చేస్తే చర్యలు లేవని చంద్రబాబు అన్నారు. ఆలయాల్లోకి దళితులను రానీయవడం లేదని ఎవరు చెప్పారని ఆయన నిలదీశారు. మొత్తం మీద చూస్తే తనను తిరుమల రాకుండా అడ్డుకుంటున్నారు అని మాజీ సీఎం అంటే ఆయనను ఎవరు వెళ్లవద్దు అన్నారని చంద్రబాబు కౌంటర్ ఇచ్చారు. మరి ఈ డైలాగ్ వార్ మరింతగా ఎక్కడికి వెళుతుందో చూడాల్సి ఉందని అంటున్నారు.

## చిరుత పులితో సోషల్ మీడియాలో

చెప్పాలి. పాతిక రోజులుగా తూర్పుగోదావరి జిల్లాలో పలు ప్రాంతాల ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న చిరుత విషయంలో ఇదే జరుగుతుంది. దివానచెరువు అభయారణ్యంలో ఉన్నప్పుడు అంతగా సమస్య తలెత్తలేదు కాని మంగళవారం కడియం నర్సరీ ప్రాంతానికి వచ్చినప్పటి నుంచి ఈ పుకార్లుకు అంతులేకుండా పోతుంది. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అధికారులు కూడా అయోమయంలో కొట్టుమిట్లాడాల్సి వస్తుంది. దీనంతటికి కారణం సోషల్ మీడియా అనే వాదన బలంగా వినిపిస్తుంది. చిరుత కడియం నర్సరీ ప్రాంతానికి వచ్చిందని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు క్షణాల్లో తెలియడం అందరూ అప్రమత్తం అవ్వడం సంతోషించదగ్గ విషయమే. కాని ఈ చిరుత పులి అక్కడ ఉంది ఇక్కడ ఉంది అంటూ సోషల్ మీడియాలో లేనిపోని పోస్టు పెట్టడం వల్ల ప్రజలంతా గందరగోళంతో కూడిన భయాందోళనకు గురవుతున్నారు. వాస్తవానికి మంగళవారం సాయంత్రం దోసాలమ్మ కాలనీ సమీపంలో మధువర్మ అనే నర్సరీ ఈ పులిని చూడడం అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. అధికారులు వచ్చి అక్కడ చిరుత ఉన్నట్లు కాలి ముద్ర ద్వారా గుర్తించారు.ఆ తర్వాత ఎవరు పులిని చూసిన దాఖలు లేవు.. అలాగే ఏ సీసీ కెమెరాలకు చిక్క లేదు. కాని దాని కదలికలు మాత్రం పూర్తిగా అధికారులు ఎప్పటికప్పుడు గుర్తిస్తూనే ఉన్నారు. శుక్రవారం ఈ చిరుత జాడ ఎక్కడా కనబడలేదు. గురువారం కనిపించిన ప్రాంతంలో 20 ట్రాప్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రాత్రి అంతా ఆ ప్రాంతాలను ఈ కెమెరాలు చిత్రీకరించాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆ కెమెరాలను అధికారులు ఎంత పరిశీలించిన ఎక్కడా చిరుత జాడ కనిపించలేదు. అయితే ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటం వాల్ల దాని పాద ముద్రలు కూడా ఎక్కడ లేవు. దీంతో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. పులి అక్కడి నుంచి వెళ్ళిపోయిందని విస్తృత ప్రసారం చేపడుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల లాకుల సమీపంలో చిరుతను చూసామని సమాచారం అందడంతో ఆ జిల్లా ఫారెస్ట్ అధికారి ఎమ్.వి. ప్రసాద్ రావు తన బృందాన్ని అక్కడ పంపించారు. అక్కడ ఎలాంటి ఆనవాళ్లు లేవు. అలాగే కడియం ఆవ ప్రాంతంలో చిరుతను చూసామని అక్కడ వాళ్ళు చెప్పడంతో మరో బృందం అక్కడికి పరుగులు తీసింది. అక్కడ కూడా ఎలాంటి జాడ కనబడలేదు. అంతేకాదు గురువారం రాత్రి దుళ్ల వచ్చిందని కొందరు కాదు ఏడిదలో ఉందని మరికొందరు తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఆయా ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు ఈ చిరుత సమాచారం తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. దేన్ని నమ్మకుండా వదిలిపెట్టడానికి అవకాశం ఉండదు.అందుకని ఎవరి సమాచారం ఇచ్చినా ఆ ప్రాంతానికి పరుగులు పెడుతున్నారు. కాని ఆ సమాచారం ఇచ్చేవారు చాలా బాధ్యతగా వ్యవహరించకపోతే చాలా ప్రమాదం పొంచి ఉంటుంది.వేళాకోళంగానో ఎటకారంగానో చిరుతను చూసామని సొల్లు కబుర్లు చెబితే ఎక్కడ అధికారులు సిబ్బంది ఇబ్బంది పడడమే కాదు ఆ ప్రభావంతో ఆ చిరుత ఎక్కడికో వెళ్లి వేరే చోట ప్రమాదం చేకూర్చే అవకాశం ఉంది. అందువల్ల ఈ చిరుత సమాచారం విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉందని అధికారులు సూచిస్తున్నారు.ఎవరో చెప్పారని లేనిపోని పోస్టింగులు పెట్టడం లేదా ఫోన్ చేసి సమాచారం ఇవ్వడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. అలాగని తెలిసినా తెలియనట్టు వ్యవహరించడం కూడా సబబు కాదు. ఎక్కడ కాలి ముద్రల అనుమానం ఉన్నా ఆ ఫోటోలు వీడియోలు తీసి అధికారులకు సమాచారం ఇస్తే వారు చిరుత పులి వో కావో నిర్ధారిస్తారు.ఈ చిరుత దొరికే వరకూ ప్రతిఒక్కరూ భాద్యతా వ్యవహరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## కేంద్రం బిగ్ న్యూస్

స్టీల్ ప్లాంట్ కు నష్టాలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో గతంలో ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించిన కేంద్రం.. ఇప్పుడు మరో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు ఊరట దక్కినట్లే భావిస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్ ) లో విలీనం చేసే దిశగా కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఈ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించాలని నిర్ణయించిన కేంద్రం.. కార్మికుల ఆందోళనలు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి వంటి అంశాల్ని దృష్టిలో ఉంచుకుని దీన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెయిల్ లో విలీనం చేస్తే బెటర్ అని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా స్టీల్ ప్లాంట్ కు చెందిన భూముల్ని జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ)కి విక్రయించే అంశాన్ని కూడా పరిశీలిస్తోంది. ఇందుకోసం ఇప్పటికే స్టేట్ బ్యాంక్ తో చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చలు ఫలిస్తే స్టీల్ ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది. దీంతో అతి త్వరలోనే సెయిల్ లో విలీనం కోసం పావులు కదపవచ్చని సమాచారం. దీంతో కార్మిక సంఘాలు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించే అవకాశాలున్నాయి.

## 'చిన్నమ్మ'కు ఉద్వాసన తప్పదా?

కాదన్నారు. కాగా బీజేపీ ఎంపీగా గెలుపొందాక కేంద్రంలో తనకు మంత్రి పదవి ఖాయమని పురందేశ్వరి లెక్కలు వేసుకున్నారు. గతంలో యూపీయే ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో పురందేశ్వరి కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా తాను కేంద్ర మంత్రిని కావడం ఖాయమని భావించారు. అయితే తానొకటి తలిస్తే.. అధిష్టానం ఒకటి తలచినట్టు బీజేపీ అధిష్టానం నర్సాపురం నుంచి తొలిసారి ఎంపీగా గెలిచిన శ్రీనివాస వర్మకు కేంద్ర మంత్రి పదవిని కట్టబెట్టింది. దీంతో ఆశ్చర్యపోవడం పురందేశ్వరి వంతైంది. మరోవైపు పురందేశ్వరి బీజేపీని రాష్ట్రంలో బలపడనివ్వడం లేదని, టీడీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మొదటి నుంచి ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో మొదటి నుంచి బీజేపీలో ఉన్నవారికి కాకుండా టీడీపీ నుంచి బీజేపీలో చేరిన నేతలకే సీట్లు కేటాయించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా తన సామాజికవర్గానికి చెందినవారికే ఆమె ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వచ్చాయి. ఈ అంశానికి సంబంధించి ఆమెపై పార్టీ అధిష్టానానికి కూడా కొందరు నేతలు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ సంస్థాగతంగా బలపడాలంటే పురందేశ్వరిని అధ్యక్షురాలిగా తప్పించాలనే డిమాండ్లు వచ్చాయి. దీంతో ఆమెను అధ్యక్షురాలిగా తప్పిస్తారని టాక్ నడుస్తోంది. పురందేశ్వరి స్థానంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా నియమిస్తారని చెబుతున్నారు. ఆయన ఈ ఏడాది జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో రాజంపేట లోక్ సభా నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. నల్లారి కిరణ్ పై వైసీపీ నేత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విజయం సాధించారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ లో పురందేశ్వరిని రాష్ట్ర అధ్యక్షురాలిగా తప్పించొచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ బాధ్యతలను కిరణ్ కుమార్ రెడ్డికి ఇస్తారని అంటున్నారు. ఇప్పటికే ఈ మేరకు బీజేపీ అధిష్టానం కిరణ్ కుమార్ రెడ్డితో చర్చించిందని పేర్కొంటున్నారు.

## టీడీపీలోకి విజయసాయిరెడ్డి

మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మేయర్లు, మున్సిపాలిటీ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ఆ పార్టీని వీడారు. కాగా రాజ్యసభలో వైసీపీకి 11 మంది ఎంపీలు ఉన్నారు. వీరిలో ఇప్పటికే ముగ్గురు రాజీనామా చేశారు. మోపిదేవి వెంకట రమణారావు, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య తమ రాజ్యసభ పదవులకు రాజీనామాలు ప్రకటించారు. మోపిదేవి, బీద టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఆర్.కృష్ణయ్య బీజేపీలో చేరతారని టాక్ నడుస్తోంది. మరోవైపు వైసీపీలో నంబర్ టూగా చక్రం తిప్పుతున్న విజయసాయిరెడ్డి కూడా టీడీపీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని టీడీపీ సీనియర్ నేత, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బాంబుపేల్చారు. విజయసాయిరెడ్డి గత రెండు పర్యాయాలుగా వైసీపీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా వైసీపీ రాజ్యసభా పక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా లోక్ సభ, రాజ్యసభలో వైసీపీ ఎంపీల అందరికీ పార్లమెంటరీ పార్టీ నేతగా కూడా ఉన్నారు. ఈ ఏడాది జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో విజయసాయిరెడ్డి నెల్లూరు నుంచి లోక్ సభకు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయనపై విజయం సాధించారు. గతంలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని వార్తలు వచ్చాయి. జగన్ తో విభేదాలు వచ్చినట్టు ప్రచారం జరిగింది. వైసీపీలో విజయసాయిరెడ్డికి ఒక దశలో ప్రాధాన్యత బాగా తగ్గిపోవడం.. అదే సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డికి ప్రాధాన్యత పెరగడం ఇందుకు నిదర్శనమని టాక్ నడిచింది. అయితే విజయసాయిరెడ్డి వైసీపీలోనే కొనసాగారు. ఈ నేపథ్యంలో తాజాగా అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ విజయసాయిరెడ్డి తమ పార్టీలో చేరతానని తమను వేడుకున్నట్టు బాంబుపేల్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులయితే టీడీపీలో చేరతానంటూ విజయసాయిరెడ్డి 95 రోజులపాటు తమను ప్రాధేయపడ్డారని అచ్చెన్నాయుడు వెల్లడించారు. అయితే టీడీపీలో చేరేందుకు అలాంటివారికి చోటు లేదని ముఖం మీదే చెప్పేశామన్నారు.

## వైసీపీ దెబ్బతో సెంట్రల్ జైలుకు వెంకటరెడ్డి

జేపీవీఎల్ తదితర సంస్థలపైన కూడా కేసులు నమోదు అయ్యాయి. అక్రమ ఇసుక తవ్వకాల విషయంలో మూడు సంస్థలకి లబ్ధి కలిగించేలా వెంకటరెడ్డి చూసి చూడనట్లు వివరించారని ఏసీబీ అధికారులు ఆరోపించారు. వెంకటరెడ్డి తీరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని వెంకటరెడ్డి మీద ఆరోపణలు చేశారు. చాలా రోజుల నుండి తప్పించుకుని తిరుగుతున్న గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డిని గురువారం రాత్రి హైదరాబాద్ లో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసులో ఏ1 వెంకటరెడ్డిని అరెస్టు చేయడంతో ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులు హడలిపోయారు. గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమంగా ఇసుక తవ్వకాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సుమారు రూ. 2, 500 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని ఏసీబీ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇదే కేసులో వెంకట్ రెడ్డి ఏ1 నిందితుడు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అయిన వెంకట్ రెడ్డి 2019లో డిప్యుటేషన్ పై ఆంధ్రప్రదేశ్ వచ్చారు. కొద్ది నెలల్లోనే గనుల శాఖ ఎండీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి వైసీపీ నాయకులు చెప్పినట్లు చేశాడని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగేలా వ్యవహరించారని ఆయనపైన ఆరోపణలు ఉన్నాయి. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గనుల శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో నియమాల ఉల్లంఘించిన వెంకటరెడ్డి ఆ శాఖలో ఎవరికంటే వాళ్లకు కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చేశారని, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంట్లో పనిచేసే వాళ్ళు కూడా ఇదే శాఖ నుండి జీతాలు తీసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. సుమారు రూ. 800 కోట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇసుక కాంట్రాక్టు తీసుకున్న ఓ సంస్థ చెల్లించాల్సి ఉన్నా ఆ సంస్థకు వెంకటరెడ్డి ఎన్ఓసి ఇచ్చేశారని ఏసీబీ అధికారులు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు వెంటటరెడ్డి గోల్ మాల్ వివరాలను ఏసీబీ అధికారులు ఎఫ్ఐఆర్ లో పొందుపరిచారని తెలిసింది. వెంకటరెడ్డి వ్యవహారంలో పూర్తిస్థాయి విచారణ చేస్తున్నామని ఏసీబీకి చెందిన ఓ సీనియర్ అధికారి అంటున్నారు.

## సుప్రీంకోర్టు సుమోటో విచారణ

లేఖ రాశారు. రాష్ట్రంలో అసలు పాలన జరుగుతోందా అని వైఎస్ షర్మిల ఇవాళ సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. బాబు శాంతి హెూమాలు చేస్తున్నారని, పవన్ దీక్షలు చేస్తున్నారని, జగన్ ప్రక్షాళన పూజలు చేస్తున్నారని షర్మిల తెలిపారు. ఈ ముగ్గురూ నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. లడ్డూ విషయంలో కల్తీ జరిగిందని ప్రభుత్వానికి తెలుసని, జంతువుల ఆయిల్ కలిపారు అని తెలుసని, ల్యాబ్ రిపోర్ట్ సాక్ష్యాలు కూడా ఉన్నాయని, అయినా చర్యలు మాత్రం లేవని షర్మిల ఆరోపించారు. చర్యలు లేకుండా మత రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగన్ సర్కార్ లడ్డూలో జంతువుల కొవ్వు కలిపితే, కూటమి సర్కార్ లడ్డూలో మత రాజకీయాలు కలుపుతున్నారని షర్మిల విమర్శలు గుప్పించారు. చర్చిలో,మజీద్ లో ఇలా జరిగితే ఊరుకుంటారా అని పవన్ అడుగుతున్నారని, హిందూమతం అంతానికి కుట్ర అని కేంద్ర మంత్రులు అంటున్నారని, మత ఘర్షణలు జరగాలని హిడెన్ అజెండా పెట్టుకున్నారని షర్మిల ఆరోపించారు. బీజేపీ డైరెక్షన్ లో పవన్ నడుస్తున్నారని, మోడీ డైరెక్షన్ లో బాబు సర్కార్ మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తుందని విమర్శించారు. అలాగే మోడీ కూడా చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాబట్టి దీనిపై సుప్రీంకోర్టు సుమోటో కేసు నమోదు చేసి విచారణ జరపాలని, లేదా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించాలని సీజేఐ చంద్రచూడ్ కు ఆమె లేఖ రాశారు. తిరుమలలో జగన్ డిక్లరేషన్ ఇవ్వాలా ? లేదా ? ఆయన ఇష్టమని షర్మిల తెలిపారు. రూల్స్ అందరికీ వర్తించాలన్నారు. అంతా రూల్ ప్రకారం నడవాలన్నారు.

# ఎడిటర్ వాయిస్

## పొలిటికల్ ఎన్‌కౌంటర్

మహారాష్ట్రలోని థానేజిల్లా బద్లాపూర్ స్కూల్లో ఇద్దరు పిల్లలపై లైంగికదాడిచేసిన అక్షయ్ షిండే సోమవారం ఎదురుకాల్పుల్లో మరణించడంమీద ముంబై హైకోర్టు బుధవారం అనేక అనుమానాలు వ్యక్తంచేసింది. ఏమాత్రం నమ్మదగ్గట్టుగా లేదనీ, ఓ కట్టుకథలాగా కనిపిస్తున్నదని ఆక్షేపించింది. పాఠశాలలో చోటుచేసుకున్న అత్యాచార ఘటనకు సంబంధించి ఒకపక్క విచారణ జరుగుతూండగా, నిందితుడిమీద అతని మొదటిభార్య పెట్టిన కేసులో ప్రశ్నించడానికి పోలీసులు సిద్ధమైనారు. తలోజా జైల్లో ఉన్న అతడిని బద్లాపూర్ తీసుకుపోతుండగా, మార్గ మధ్యంలో అక్షయ్ షిండే తప్పించుకొనే ప్రయత్నంలో ఒక పోలీసునుంచి తుపాకీ లాక్కొంటే మరో పోలీసు అధికారి కాల్పులు జరిపాడు, దీంతో నిందితుడు మరణించాడు. ఈ ఎన్‌కౌంటర్ మీద ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తు అయినా నిజాయితీగా జరిగేట్టు చూడాలని కోర్టు వ్యాఖ్యానించింది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా పేరొందిన సంజయ్‌షిండే అనే పోలీసు అధికారి చేతిలో అక్షయ్‌షిండే అనే ఈ నిందితుడు మరణించినట్టుగా ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే చేసిన ప్రకటన రాజకీయంగా కూడా అగ్గిరాజేసింది. ఇది బూటకపు ఎన్‌కౌంటర్ అని విపక్షాలు వ్యాఖ్యానించినందుకు ఒక పాపిని వెనకేసుకొస్తున్న పాపం మీకు తగులుతుందని బీజేపీ నాయకులు శపిస్తున్నారు. బద్లాపూర్ ఘాతుకం మహారాష్ట్రనే కాదు, యావత్ దేశాన్ని నిర్ఘాంతపరచింది.

ఆస్పత్రుల్లో మహిళా వైద్యులకు భద్రతలేదని, రక్షణకరువైవారు నిస్సహాయంగా అత్యాచారాలకు గురికావాల్సి వస్తున్నదని పశ్చిమబెంగాల్ ఉదంతం గుర్తుచేసిన తరుణంలోనే, అభంశుభం తెలియని పిల్లలకు చివరకు అక్షరాలు దిద్దేచోటకూడా రక్షణలేకుండా పోయిందని బద్లాపూర్ ఘటన హెచ్చరించింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ పై అవగాహన సదస్సు, ప్రపంచ పర్యటక దినోత్సవం





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం మరియు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ పై అవగాహన సదస్సు మరియు ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె .రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ 2047 విజన్ పై అవగాహన కల్పిస్తూ, విద్యార్థులు బాగా చదువుకొని 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ని, స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్నారు. విద్యాపరమైన అభివృద్ధితో పాటు పర్యాటక రంగంపై దృష్టి సారించారించి విదేశీ యాత్రికులకు ఆహ్వానం పలికి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేసి వాటి ప్రాధాన్యతను తెలియపరిచినట్లయితే విదేశీ మారకద్రవ్యం మన రాష్ట్రం అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యసించడంతోపాటు పర్యాటక రంగంగా అభివృద్ధి చెందడం వలన ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్ మాట్లాడుతూ 2047 నాటికి ఆంధ్ర ప్రదేశ్ భారతదేశంలోనే నెంబర్ వన్ టూరిజం రాష్ట్రంగా వెలుగొందాలని ఆ దిశగా మనందరం కృషి చేయాలన్నారు. చరిత్ర విభాగాధిపతి బి. శ్రీనివాస్ మాట్లాడుతూ 2047 సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్ లోని విద్యా రంగము, పర్యాటక రంగము, అభివృద్ధి పథం వైపు ప్రయాణిస్తూ విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూర్చుకోవాలన్నారు. అనంతరం ఏజెన్సీ ప్రాంత సంప్రదాయ నృత్యాలలో ప్రసిద్ధమైన ధింసా నృత్యంతో విద్యార్థినీ విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. వెంకట రావు, ఆర్. సిహెచ్ నాగేశ్వరరావు, డా. వై.పద్మ, స. శకుంతల, జి.హారతి, ఎస్ అప్పనమ్మ, కె .శ్రీలక్ష్మి,కె.శ్రీదేవి,ఆర్ మౌనిక, పి.అలివేలు,బి ప్రకాష్, సుభద్ర మరియు అద్యపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హసన్ బాద గ్రామంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం




**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్:-** స్వచ్ఛతహి సేవా పక్షం రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా రామ చంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో పదకొండవ రోజు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన స్వచ్ఛత హి సేవ,విజన్ 2047,ఇది మంచి ప్రభుత్వం, హౌసింగ్ పథకం,ఉపాధి హామీ పథకం వంటి అంశాలపై గ్రామ సభ నిర్వహించారు. ఈసభకు గ్రామ పెద్దలు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్ర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలపై సర్పంచ్,సచివాలయం సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. అదేవిదంగా గ్రామంలో పారిశుద్య పనులపై తగిన సూచనలు చేసారు. సర్పంచ్ మాట్లాడుతూ మన రాష్ట్రం సాంకేతికంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి మన రాష్ట్రంలో అనేక వసతులు ఉన్నాయని వాటిని సక్రమంగా ఉపాయో గించుకొని మన రాష్ట్రం మరింత అభివృద్ధి చేందేలా అందరూ కృషి చేయాలనే ఉద్దేశంతో విజన్ 2047 అంశంపై గ్రామ సభలు నిర్వ హించాలని మన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవణ్ కళ్యాణ్ ఆదేశించారని,వారి ముదస్తు కార్యాచరణ పట్ల అభినందనలు వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పారిశుధ్య కార్మికుల పిల్లల ఆదరణ కొరకు వారికి సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,గ్రామ పెద్దలు చింతపల్లి వీరభద్ర రావు చేతులమీదుగా ఆర్థిక సహకారం అం దించారు. స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఆధ్వర్యంలో పబ్లిక్ ప్రదే శాలలో మొక్కలు నాటి ఆయా ప్రాంతాలను సుంద రీకరంగా ఉంచే ప్రయత్నం చేశారు.

ఈ కార్యక్ర మంలో సెక్రటరీ భాస్కర లక్మి, వార్డ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయం, పంచాయితీ, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం పట్ల కూటమి నేతలు హర్షం



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కుటుంబ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన నేపథ్యంలో మండ లంలోని జరిగిన ఈ కార్యక్ర మాన్ని విజయ వంతం చేసిన ప్రజలకు కార్య కర్తలకు కూటమి నాయ కులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపిన కూటమి నాయకులు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే శిరీష దేవి కొన్ని ప్రాంతాల్లో పోలీ సులు అనుమతి నిరాకరించడంతో ఆ ప్రాంత ప్రజల సమస్యలను ఎమ్మెల్యే వినతుల రూపంలో తీసు కున్నారని అదేవిధంగా కొన్ని ప్రాం తాల్లో ఎమ్మెల్యే ప్రత్య క్షంగా పర్యటించి సమస్యలు, ఈ వంద రోజులు జరిగిన ప్రభుత్వ పనితీరును తెలుసుకున్నారని కూటమి నాయకులు తెలిపారు ప్రభుత్వం నిర్వ హించిన ఈ కార్యక్రమాన్ని మం డలంలోని విజయ వంతం చేయడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## చింతూరు సబ్ ఇన్స్పెక్టర్ గా ఐ పి రమేష్



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు సబ్ డివిజన్ సందు చింతూరు సబ్ ఇన్స్పెక్టర్గా ఐవి రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈయన పశ్చిమగోదావరి జిల్లా వీరవాసం సబ్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తూ బదిలీపై చింతూరుకు వచ్చారు.

## మాజీ ముఖ్య మంత్రి జగన్ ని కలసిన కోనసీమ జిల్లా వై సి పి నాయకులు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్ఆర్‌సీపీ నేతలతో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ సమావేశం.. జగన్ కలిసిన వారిలో రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్.గొల్లపల్లి సూర్యారావు. మాజీ ఎమ్మెల్యేలు పొన్నాడ వెంకట సతీష్ కుమార్. చిర్ల జగ్గిరెడ్డి.జక్కంపూడి రాజా. బోసు కుమారుడు పిల్లి సూర్యప్రకాశ్ ఉన్నారు.

## రవాణా, సంస్కృతి, పర్యాటకశాఖ పార్లమెంటరీ కమిటీ సభ్యునిగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్ :** రవాణా, సంస్కృతి, పర్యాటక శాఖ పార్లమెంటరీ కమిటీ సభ్యునిగా కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు వెలువ రించింది. రాజ్యసభ ఎంపీ సంజయ్ కుమార్ ఝా చైర్మన్ గా వ్యవరించనున్న ఈ కమిటీ లో మొత్తం 31 మంది ఎంపీలు సభ్యులుగా నియమితులవ్వగా ఇందులో 21 మంది లోక్ సభ, 10 మంది రాజ్య సభ నుంచి ప్రాతినిధ్యం వహించనున్నారు. కాగా ఉభయ తెలుగు రాష్ట్రల నుండి ఈ కమిటీలో చోటు దక్కించుకున్న ఏకైక ఏకైక ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిష్టత్మాక కమిటీ లో సభ్యునిగా ఎంపిక కావడం ఆనందం గా ఉందని, గౌ. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాష్టంలో పర్యాటక అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యునిగా నియమితులైన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు.

## 28న వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులుగా వేణు బాధ్యతల స్వీకరణ మహోత్సవం

### విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపు

### రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా మాజీ మంత్రి వేణు బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నామని,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా ఒక ప్రకటనలో తెలియజేశారు.. ఈనెల 28వ తేదీన శనివారం మధ్యాహ్నం 02.30 గంటలకు రాజమహేంద్రవరం ఆనంద్ రిజెన్సీ పందిరి ఫంక్షన్ హాల్ నందు ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున పార్టీ శ్రేణుల సమక్షంలో చేపడుతు న్నామన్నారు. కావున తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని నియోజక వర్గాలకు సంబంధించిన వైఎస ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, వివిధ అనుబంధ విభాగాల చైర్మన్లు, అబిమానులు, వ్యక్తిగత పిలుపుగా భావించి పెద్ద ఎత్తున హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

## సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధిని కొనసాగిస్తూ వంద రోజుల్లోనే ప్రగతిని సాధించిన కూటమి ప్రభుత్వం

### ప్రజావేదిక కార్యక్రమంలో వనమాడి కొండబాబు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధిని కొనసాగిస్తూ వంద రోజుల్లోనే కూటమి ప్రభుత్వం ప్రగతిని సాధించిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొండయ్యపాలెం నందు 41,43,44,45,46 సంబంధించి ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహించి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రగతిని స్థానిక ప్రజలకు వివరించారు. కాకినాడ నగరంలో ప్రజలకు అందించు పలు శాఖల పనితీరుపై డిప్యూటీ కమిషనర్ మనోహర్, మండల రెవెన్యూ అధికారి జితేంద్ర, టూ టౌన్ సర్కిల్ స్పెక్టర్ అప్పలనాయుడు, హౌసింగ్ డీఈ సత్యనారాయణ, హెల్త్ ఆఫీసర్ పృథ్వి చరణ్, టిపిఆర్ఓ శైలజ, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టి 100 రోజుల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధిని సాగిస్తూ ప్రగతిని సాధించిందని, మెగా డిఎస్సీ నియామకం, అన్న కాంటీన్లు పునర్దరిన, పించన్ల పెంపు, లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, 1వ తేదీనే పించన్లు మరియు ఉద్యోగులకు జీతాలు అందించి, వరద బాధిత కుటుంబాలు ఆదుకోవడం జరిగిందని రాబోయే దీపావళికి ఉచిత గాస్ బండ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, మన భూముల ఆక్రమించే బకాసురులు ఏ క్షణాన దాడి చేస్తారో అనే భయం నుంచి ప్రజలను రక్షించేందుకు దుష్ట ల్యాండ్ టైటిలింగ్ చట్టం ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజునే రద్దు చేసిందిని, ఇప్పుడు ప్రజల భూములు సురక్షితంగా ఉన్నాయిని, అలాగే సామాజిక భద్రతా పింఛన్లను రూ.4000 కు పెంచడం చారిత్రాత్మక నిర్ణయమని వితంతువులు, వృద్దులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులు తదితర వర్గాలకు ఇస్తున్న రూ.3000 పింఛన్ ను 4 వేలు చేసారు. దివ్యాంగుల పింఛన్ ను రూ. 3 వేల నుంచి రూ. 6 వేలకు పెంచారని, అలాగే, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేయించుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్కు ముందున్న కిడ్నీ రోగులకు ఇస్తున్న రూ. 5 వేల పింఛన్ ను రూ. 10 వేలుకు పెంచి అందించడం జరుగుతుందిని, నిరుపేదకు పట్టెడన్నం పెట్టిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అని తెలిపిన అన్న ఎన్టీఆర్ ఆశయాల బాటలో రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించారని, జగన్ రెడ్డి పాలనలో ఊరూరా వ్యాప్తి చెందిన గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని తయారుచేసి యువత భవిష్యత్తును ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, సంగిశెట్టి అశోక్, గుమ్మల వెంకటేశ్వరరావు, పిన్నమ్మరెడ్డి బుజ్జి, బొల్లోజు ఉమా మహేశ్వరరావు, నీలకాయల సన్నీ కిరణ్, జొన్నాడ వెంకటరమణ, కలిదిండి సురేష్, అంకంరెడ్డి రామా నాయుడు, భగవాన్, కేలంగి ప్రసాద్, ఇమ్మిడిశెట్టి వెంకటరమణ, సతీష్, రాణా, సత్తిబాబు, ముడే రాజబాబు, సుంకర శ్రీను, బెంజిమన్, తదితరులు పాల్గొన్నారు.



## సాంఘిక సంక్షేమ వసతి గృహం లో త్రాగునీటి బోరు వేయించిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** సాంఘిక సంక్షేమ హాస్టల్ లో త్రాగునీటి సమస్య జటిలంగా ఉండటంతో 200 మంది విద్యార్థులు ఉంటున్న వసతి గృహంలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. ఉన్న బోరు పూడిపోయి నీరు సక్రమంగా రాక విద్యార్థులు కాలకృత్యాలు చేర్చుకునేందుకు కూడా వీరు లేకుండా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో హాస్టల్ వార్డెన్ తాతాజీ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ను సంప్రదించి హాస్టల్ యొక్క పరిస్థితిని నీటి తీవ్రతను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్య తెలుసుకున్న జమాల్ ఖాన్ హాస్టల్ కు స్వయంగా వెళ్లి పరిస్థితిని సమీక్షించటం జరిగింది. అనంతరం గురువారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బోరు వాహనాన్ని భద్రాచలం నుంచి తెప్పించి 100 అడుగుల బోరు స్వయంగా తానే ఉండి వేయించడం జరిగింది. బోరు వేస్తున్న విషయం స్థానిక ఎంపీడీవో రవికుమార్ తెలుసుకొని బోరు ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. ప్రభుత్వ ఉద్యోగి వార్డెన్ స్థాయి వ్యక్తి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను జమాల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్లి నందుకు నేడు 60 వేల రూపాయల వ్యయంతో మంచినీటి బోరు ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమన్నారు. స్థానిక సమస్యలపై జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ప్రజలు సమస్యలు చెప్పిన వెంటనే స్పందించి స్తూ ప్రజల సౌకర్యాలను కల్పిస్తూ ప్రజలకు కలిగే సమస్యలను తన సమస్యలుగా భావించి తానే స్వయంగా వెళ్లి పరిస్థితిని గమనించి తమ సిబ్బంది ద్వారా ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న వైద్యులు జమాల్ ఖాన్ సేవలు అభినందనీయమన్నారు. జమాల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల వారి కలలను క్రమశిక్షణతో మెలగాలని మంచినీరుల అందరికీ ఉపయోగపడేలా సమాజంలో నడుచుకోవాలని నీరు ఎంత ముఖ్యమో సమాజంలో యువత కూడా అంతే ప్రాముఖ్యత కలిగి ఉంటారని నేటి




యువకులే నాటి మంచి సంఘ నాయకులు అవుతారని మంచి పనులను అలవాటు చేసుకుంటూ చెడు పనులకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడేలా తయారవ్వాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వరద ముంపు గురై గత సంవత్సరం పాడైన బోర్ ను కూడా 6000 రూపాయల వ్యయంతో ప్రెస్సింగ్ చేయడం జరిగింది. హాస్టల్ విద్యార్థుల త్రాగునీటిసమస్య ను పరిష్కరించినందుకుగాను జమాల్ ఖాన్ను విద్యార్థులు హాస్టల్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం/ సెప్టెంబర్/28/2024

04

www.viswamvoice.com


## కోరుకొండ సబ్ రిజిస్ట్రర్‌గా బివివిఎన్బి శ్రీనివాస్



**కోరుకొండ విశ్వంవాయిస్ న్యూస్ :** కోరుకొండ సబ్ రిజిస్టర్ గా బివివిఎన్బి శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన భీమడోలు నుండి బదిలీలలో భాగంగా కోరుకొండ విచ్చేశారు. కోరుకొండలో సబ్ రిజిస్టర్ గా పనిచేసిన ప్రసాద్ సీతానగరం మండలం బదిలీపై వెళ్లారు. అదేవిధంగా కోరుకొండ సీనియర్ అసిస్టెంట్ గా పద్మావతి పిడింగొయ్య నుండి వచ్చారు. జూనియర్ అసిస్టెంట్ గా గణేష్ రాజమహేంద్రవరం నుండి వచ్చి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వీరికి కోరుకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది, దస్తావేజులేఖర్లు అభినందనలు తెలియజేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.

### సనాతన ధర్మం అంటే
## అంత చులకనా

**కనీస జ్ఞానం లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడ్డమా**

**పవన్ కళ్యాణ్ చేసిన పనిని సైతం విమర్శించడమేమిటి**

**తిరుమల లడ్డూకు అపచారంపై తీవ్రంగా స్పందించిన డా. సత్యభామ రాయవరపు**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** సనాతన ధర్మం అంటే ఏమిటో, దాని విలువలేమిటో తెలుసుకోకుండా ఎవరికి వాళ్ళు ఇష్టం వచ్చినట్లు మాట్లాడ్డం శోచనీయమని రాయవరపు చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మహిళా సంఘం అధ్యక్షురాలు,కళావేదిక అధినేత డా సత్యభామ రాయవరపు అన్నారు. తిరుమల లడ్డూ వివాదంపై ఆమె స్పందిస్తూ, ఇంటనీఛానికి ఒడిగట్టిన వ్యవహారాన్ని వెలికితీస్తే,విమర్శలు గుప్పించడమేమిటని నిలదీశారు. లడ్డూకి గల పవిత్రత దెబ్బతీసి, అపచారం చేయడం గురించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి ఆలయమెట్లు కడిగితే కూడా విమర్శించడమేనా అని ఆమె ప్రశ్నించారు. అసలు ఈదేశంలో పుట్టి సనాతన ధర్మం గురించి ఇష్టారీతిలో మాట్లాడ్డానికి నోరెలా వస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు.కూటమి ప్రభుత్వాన్ని అధికారంలో కూర్చోబెట్టడానికి ఎంతో త్యాగం చేసిన పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం గురించి పోరాడుతుంటే రాజకీయాలు చేయడం, ఇష్టం వచ్చినట్లు గెంతడం, నోరు పారేసుకోవడం తగునా అని డా సత్యభామ ప్రశించారు. ఎవరెన్ని మాటలు మాట్లాడుతున్నా అలు పెరుగని పోరాటం చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యదక్షత అమోఘమని ఆమె ప్రశంసించారు. సనాతన ధర్మాన్ని నిలబెట్టమని అడుగుతుంటే,ఓట్లు ఆడుగుతున్నట్లు గా రాజకీయం చేయడంలో అర్ధం ఏమిటని ఆమె ప్రశ్నించారు.పవన్ చేస్తున్న పోరాటం ఎవరికోసం. మనదైన సనాతన ధర్మం కోసమే కదా. ఆయన చేసే పోరాటం ఆయన ఇంటికోసమో, ఒంటికోసమో కాదు కదా.మనకోసమే కదా. అయినా ఇంకా విమర్శలేమిటి,పక్క వాడి గురించి ఆలోచించలేని ఈరోజుల్లో అన్ని మతాల పట్ల సమభావం ఉండాలని,సౌభ్రాత్రుత్వం ఉండాలని పవన్ కళ్యాణ్ ఆరాటపడితే తప్పు బట్టడం దారుణం.తప్పు జరిగింది కనుక పోరాడుతున్నారని గ్రహించకుండా విమర్శిస్తూ పోతే ఎలా అని డా సత్యభామ మండిపడ్డారు. తిరుమల శ్రీవారి పవిత్రతకు విఘాతం కల్గి, లడ్డూ ప్రసాదం విషయంలో జరిగిన ఘోర అపచారానికి ఆ నారాయణుడే, ఆ వెంకటేశ్వరస్వామే స్పందించి పవన్ కళ్యాణ్ రూపంలో గళం విన్పిస్తున్నట్లుగా ఉందని ఆమె అభివర్ణించారు.పవన్ కళ్యాణ్ ఆవేదన అర్ధం చేసుకోకుండా ఇష్టం వచ్చినట్లు ఏది పడితే అది మాట్లాడేస్తే పోతుందని అనుకోవడం పొరపాటేనని డా.సత్యభామ అన్నారు. భగవంతుడి ముందు గుప్పిగంతులు వేస్తే ఆటలు సాగబోవని గ్రహించాలన్నారు. సనాతన ధర్మం పరిరక్షణ కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న పోరాటానికి మనమంతా బాసటగా నిలవాలన్నారు. ప్రతి మహిళ కూడా సనాతన ధర్మ రక్షణ కోసం నడుంకట్టుకుని నిలబడాలని అన్నారు.

### నిరంతరం అధ్యయనం..
## నేటి సమాజానికి అవసరం

**ప్రముఖ వైద్యులు, డా.గన్ని భాస్కరరావు పిలుపు**

**విశాలాంధ్ర బుక్ హౌస్ బస్సును ప్రారంభించిన డాక్టర్ గన్ని**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రస్తత నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ గన్ని భాస్కరావు పిలుపు నిచ్చారు శుక్రవారము ఉదయం స్థానిక కంబాల చెరువు హైటెక్ బస్ స్టాండ్ వద్ద విశాలాంధ్ర బుక్ హౌస్ బస్సు ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గన్ని భాస్కరావు మాట్లాడుతూ నిరంతరం అధ్యయనం చేయడం, నిత్య విద్యార్థులగా ఉండడం నేటి యువతీ యువకులు ఆదర్శంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావులు నిరంతరం అధ్యాయం చేస్తూనే తమ మేధస్సును కాపాడుకుంటారని,తెలియని విషయాలు అధ్యయనం చేయడం ద్వారా బుక్స్ చాలా ఉపయోగకరమ ని, ఏ గ్రాడ్యుటి చదవాలన్న,మత బోధనలు చేయాలన్న,వాదించాలన్న, వైద్యం చేయాలన్నా, బోధించాలన్న నిరంతరం అధ్యయనం అనేది చాలా ప్రాముఖ్యమని, ఇలాంటి అధ్యయనాల మేధవ శక్తి కలిగి ఉంటారని ఆయన అన్నారు. రాజమండ్రిలో విశాలాంధ్ర బుక్ హౌస్ బస్సులో ప్రజలకు కావాల్సిన అన్ని రకముల పుస్తకములు అందుబాటు లో ఉన్నాయని, విశాలాంధ్ర వందేళ్ళ కాలం నుండి ఈ పుస్తకాల ప్రచురణ జరుగుతున్నాయ ని,ఇలాంటి పుస్తకాలను ప్రజలు కొనుగోలు చేసి మరింత అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.తాటిపాక మధు మాట్లాడతూ ఈ బుక్ స్టాల్ లో చరిత్ర, తెలుగు సాహిత్యం, బాల సాహిత్యం, ఆధ్యాత్మికత, సైన్స్ అండ్ టెక్నాలజీ, వివిధ రంగాల ప్రముఖుల జీవిత చరిత్రలు,మరియు ప్రముఖ పుస్తక ప్రచార సంస్థలు ఎమ్మెస్కో, పెంగ్విన్, జై కో,రిమ్,గీతా ప్రెస్, భూమి బుక్ ట్రస్ట్ హెచ్ బి టి తదితర ఆంగ్ల తెలుగు ప్రచారణ సంస్థల పుస్తకాలు ఉన్నట్లు తెలిపారు. కొన్న అన్ని పుస్తకాలు పుస్తకాలపై 10% తగ్గించబడుతాయని మధు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జట్లా సంఘము అధ్యక్షులు కె రాంబాబు , నగర కార్యదర్శి వి కొండలరావు, జట్లసంఘము కార్యదర్శ సప్ప రమణ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు టి నాగేశ్వరరావు పేపర్ మిల్ నాయకులు కె రామకృష్ణ భద్రరావు, జి ఏ రామారావు, ఆటో యూనియన్ నాయకులు రామచంద్ర రావు, సాయి, డీఎచ్పీఎస్ సాగర్, విశాలాంధ్ర బుక్ హౌస్ ఇచార్జ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ముంపు నివారణకు సిటీ ఎమ్మెల్యే, నగర కమిషనర్
# యాక్షన్ ప్లాన్ వేయాలి

**పొంగిపొర్లుతున్న మురుగు కాలువలు.. మురుగు డ్రైన్ల అనుసంధానం లేక అవస్తలుపడుతున్న నగర ప్రజలు**

**లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన సీపీఐ బృందం**







**రాజమహేంద్రవర, విశ్వంవాయిస్ న్యూస్ :** వీధి కాలువ నుండి డ్రైన్ వరకు మురుగు కాలువలు వర్షాల ప్రభావానికి పొంగి పొర్లుతున్నాయిని గంట పాటు కురిసిన వర్షానికి తుమ్మలోవ, శ్యామల సెంటర్, అలకటగార్డెన్స్, రైల్వే స్టేషన్ ఎదురుగా బాలాజీపేట, తాడితోట తదితర ప్రాంతాల్లో ముంపు కు గురవుతున్నాయిని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. శుక్రవారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాల్లో సీపీఐ బృందం పర్యటించింది.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మురుగు జలాలు నిండుపోతు న్నాయిని వీధుల్లో కల్వర్టులు నిర్మించక పోవడం వలన నీటి మడుగులు ఏర్ప డుతున్నాయి. కంబాల చెరువు వద్ద రోడ్డు యావత్తూ చెరువును తలపిస్తోంది. ఇండ్ల నిర్మాణ సామాగ్రి ప్లాస్టిక్ వదిలి వేయడం వలన పలు ప్రాంతాల్లో డ్రెయిన్లు మూసుకు పోతాయి. వైరల్ వ్యాధులు ప్రబలిన సమయంలో మురుగు జలాలు కలుషితం కావడంతో వైరల్ జ్వరాలు వస్తున్నాయి ని మధు అన్నారు కూటమి ప్రభుత్వం వెంటనే యాక్షన్ ప్లాన్ చేపట్టాలి సమీక్షలు నిర్వహించాలి.నగరంలో ముంపు నివారణకు యాక్షన్ ప్లాన్ చేప ట్టాలని మధు కోరారు గత ఐదు ఏళ్లగా కౌన్సిల్ పాలన ముగిసిన తరువాత ఎటువంటి సమీక్షలు జరగలేదు వెంటన్ శాశ్వత పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ముందుకు రావాలి అని విజ్ఞప్తి చేశారు.ఈ పర్యటనలో సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు,సీపీఐ నాయకులు రామకృష్ణ శ్రీనివాస్, టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్పిఎ తగ్గింపుపైనే ప్రధానంగా దృష్టి

**శాప్ నుంచి బయటకు తెచ్చి డివిడెండ్ పునరుద్ధరిస్తాం.. కేవలం 65రోజుల్లో నిరర్ధక ఆస్తులు తగ్గించాం**

**రూ 30కోట్లు రుణాల మంజూరు చేసాం..29నజనరల్ బాడీ సమావేశంలో ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు వెల్లడి**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ది.ఆర్యాపురం కో-ఆపరేటివ్ ఆర్బన్ బ్యాంకు సాధారణ మహజన సభ ఈనెల 29వతేదీ ఆదివారం మధ్యాహ్నం 3గం.లకు స్థానిక వైజంక్షన్ లోని ఎస్.కె.వి.టి గవర్నమెంటు డిగ్రీకాలేజిలో బ్యాంకు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ చల్లా శంకరరావు వెల్లడించారు.బ్యాంకు సభ్యులంతా బ్యాంకు మంజూరు చేసిన మెంబర్ షిప్ కార్డుతో పాటు ఆధార్ కార్డు తీసుకుని హాజరుకావాలని కోరారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో నామినేట్ బాడీతో బ్యాంకుని భ్రష్టు పట్టించారని, కూటమి ప్రభుత్వం వచ్చాక గత జులై 20న నిర్వహించిన బ్యాంకుఎన్నికల్లో తమ ప్యానల్ ఘనవిజయం సాధించి, .23వ తేదీన పదవీ బాధ్యతలు చేపట్టామని ఆయన గుర్తుచేశారు. బ్యాంకులో పాలకవర్గసభ్యులుగా మేము పదవీ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి ఈనెల 25వ తేదీ నాటికి గడిచిన 65 రోజులలో బ్యాంకు అభివృద్ధిపై దృష్టి పెట్టమని చల్లా శంకరరావు చెప్పారు. ముఖ్యంగా రుణాలు రు.30కోట్లు మంజూరుచేశా మన్నారు. తద్వారా బ్యాంకు సి.డి రేషియోను అధికం చేసి బ్యాంకుకు లాభాలు ఎక్కువుగా సమకూర్చడం, నిరర్ధక అప్పులు (ఎన్.పి.ఏ) వసూళ్ల చేయడం ద్వారా ఎన్.పి.ఏ తగ్గించే చర్యలు చేపట్టి నట్లు తెలిపారు. రిజర్వుబ్యాంకు వారు విధించిన సూపర్వైజరీ ఏక్షన్ ఫ్రేమ్ (శాప్) నుండి బయటకు తీసుకు రావడానికి తీవ్రమైన కృషి చేసినట్లు ఆయన వివరించారు. జులై 23నాటికి గల నెట్ ఎన్.పి.ఏ 12.84శాతం నుంచి 3.83శాతానికి తగ్గిందని తెలిపారు. ఏడాది అంతా నెట్ ఎన్.పి.ఏ 6శాతం లోపు ఉంటె రిజర్వు బ్యాంకు విధించిన శాప్ నుండి బయటకు వచ్చే అవకాశం ఉందని శంకరరావు చెబుతూ ఆ దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. సర్ఫాసి చట్టం' అమలు పర్చడంతో ఏజంట్ల ద్వారా అలాగే 'సహకార చట్టం' ప్రకారం సేల్ అఫీసరు ఈ.పి.లు ఫైలు చేసిన వాటిని సేల్ ఆఫీసరు ద్వారా ఎన్.పి.ఏ అప్పులు వసూలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు తాము చేపట్టిన చర్యల వలన ఎన్.పి.ఏ ఖాతాలు 2745 నుండి 1224కు తగ్గాయని తెలిపార. ఎన్ పిఎ ఈవిధంగా తగ్గితే సభ్యులకు డివిడెంట్ పునరుద్ధరి స్తామని ఆయన సూచించారు. అలాగే ఈ 65 రోజులలో మే సి.డి. రేషియో డిపాజిట్లలో అప్పుల శాతం 59.41శాతం నుండి 63.13 శాతానికి పెరిగిందని తెలిపారు. గడిచిన మార్చి 31వ తేదీనాటికి తమ బాంకు ఆర్థిక పరిస్థితి పరిశీలిస్తే, షేరుధనం రు.16.కోట్లు, డిపాజిట్లు రు.683.కోట్లు, రుణాలు రు.400.కోట్లు, బ్యాంకు వ్యాపారం రు.1083.కోట్లు, స్వంత నిధులు రు.181.కోట్లు, వర్కింగు కేపిటల్ రు.819.కోట్లు గా ఉందని బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు చెప్పారు. గ్రాస్ ప్రాఫిట్ రు.31.19 కోట్లుగా ఉందన్నారు. ఇన్ కంటాక్సుకు ముందు నెట్ ప్రాఫిట్: రు.13.42 కోట్లు, ఇన్ కంటాక్సుకు తరువాత నెట్ ప్రాఫిట్ రు. 9.42కోట్లుగా ఉందని ఆయన వివరించారు. బ్యాంకులో గత ప్రభుత్వ నిర్వాకంవలన జరిగిన అవకతవకలు త్వరలోనే వెల్లడిస్తామని శంకరరావు చెప్పారు. బ్యాంకు వైస్ చైర్మన్ పోలాకి పరమేష్, మాట్లాడుతూ అన్ని విషయాలను బయటకు తెస్తామన్నారు.డైరెక్టర్లు యెనుముల రంగా రావు, పిల్లి శ్యామ్, యాళ్ల కుమారస్వామి, పెదకాపు, బుడ్డిగ రావికొండలరావు, పడాల శ్రీనివాస్, సింగంపల్లి రామకృష్ణ, నీలపాల సత్యనారాయణ, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

### జైపూర్ తరలి వెళ్ళిన
## పీఎంపీ రాష్ట్ర ప్రతినిధులు




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఆదివారం నిర్వహించే పీఎంపీ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీఎంపీ ప్రతినిధులు శుక్రవారం తరలి వెళ్ళారు.పియంపి అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ముఖేష్ అగర్వాల్ ఆద్వర్యంలో జైపూర్ పీఎంపీ భవన్ లో జరుగుతున్న సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు 15 మంది బయలు దేరారు.రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకరరావు తోరాటి, రాష్ట్ర ప్రదానకార్యదర్శి విబిటి రాజు,కోశాధికారి వేణుగోపాల్,సహాయ కార్యదర్శి కే జనార్ధన్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు,అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఏఆర్కే పరమేశ్వర్లు,చిత్తూరు జిల్లా దామోదర్ రెడ్డి, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ఎన్ సింహాచలీ,షేక్ చిట్టి సుభాన్,పీ దేవానందం, రహమాన్ ఖాన్, గోపాలనాయుడు, తదితరులువున్నారు.

### గిరిజన రైతులకు ఉచితంగా
## విత్తనాలు పంపిణీ

**అపరాల సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చు**

**టిడిపి ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు**



**ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్ :** అపరాలు సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని టిడిపి ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని త్రిపురపెంటవీడు పంచాయతీలోని రైతుభరోసా కేంద్రం వద్ద ప్రభుత్వం సరఫరా చేస్తున్న మినుముల విత్తనాలను శుక్రవారం గిరిజన రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. మన్యంలో రైతుల ఆర్థికాభివృద్ధి సాధనకై అపరాల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం మినుముల సాగులో చేపట్టాల్సిన పద్ధతులను వివరించారు. రైతులకు సకాలంలో సంబంధిత అధికారులు విత్తనాలు సరఫరా చేయాలని సూచించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బికే అధికారి శ్రీనివాస్ , టిడిపి మండల నాయకులు బాచినేని మల్లేశ్వరరావు , గ్రామ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరు సతీష్ , సొసైటీ సిబ్బంది , రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో దుర్గా నవరాత్రులకు పందిరి రాట ప్రారంభం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం నగర పంచాయతీ ఏలేశ్వరం నర్సీపట్నం రోడ్ లో ఫారెస్ట్ ఆఫీస్ఎదురుగా ఉన్న దుర్గాదేవి అమ్మవారి ఆలయం నందు ప్రతి ఏటా జరుగు నవరాత్రి మహోత్సవలకు శుక్రవారం నాడు రాట వేయు కార్యక్రమంలో పాల్గొన్న ఏలేశ్వరంనగర పంచాయితీ ఛైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య, మాజీ పాలకవర్గ సభ్యులు కడిమిసెట్టి వాసు, బూర్ల సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులుపాంద్రింకి అప్పారావు, చల్లా గణేష్, బెల్లాని శ్రీను, వైభోగుల సుబ్బారావు, గూడవల్లి అర్జునరావు, బూడి సూరిబాబు, జామి ఆదినారాయణ, విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు అలమండ దుర్గా వెంకట ప్రసాద్, తూమురౌతు గురవయ్య, కటకం కిరీటి బాబు, సామంతుల రామన్న, మరియు విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం సభ్యులు. మల్లేశ్వరి, ఇందిరా, గిరిజ, దేవి, స్వరాజ్యలక్ష్మి, కామాక్షి, హైమావతి, కుమారి మహిళా సభ్యులు పాల్గొన్నారు

## కత్తిపూడిలో 4 కేజీల గంజాయి పట్టివేత



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలో 4 కేజీల గంజాయిని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయిని కలిగి ఉన్న ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. కత్తిపూడి జాతీయ రహదారిపై పోలవరం కాలువ గట్టు వద్ద గంజాయిని తరలిస్తున్న జోగిందర్, నూకరాజులను అన్నవరం పోలీసు స్టేషన్ అదనపు ఎస్సై ప్రసాద్ అదుపులోకి తీసుకున్నారు. రాత్రి 8 గంటలకు నిందితులపై కేసు నమోదు చేసారు. కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కేసు విచారణలో కత్తిపూడి సచివాలయం 1 వీఆర్వో ఉండ్రాసపు శ్రీనివాస్, వీఆర్ఏ. ఎద్దు సోమయ్య పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద పందిరిరాట మహోత్సవం

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద శుక్రవారం పందిరి రాట మహోత్సవంలో కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకటరావు మాట్లాడుతూ రానున్న శరన్నవ రాత్రుల సందర్భంగా ముందుగా పందిరి రాట వేయడం ఆనవాయితీగా వస్తుందని, ఈ పందిరి రాట మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుత్తుల



భ్రమరాంబిక, అర్చకులు, ఈ కార్యక్రమంలో శరణ్య నవరాత్రులు ప్రారంభంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో వేలు చేసి ఉన్న దుర్గాదేవి గుడిలో విశ్వ హిందూ పరిషత్ సభ్యులు లలిత సహస్రనామాలు చదివి భగవద్గీత గీతా పారాయణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అలమండ దుర్గా వెంకటప్రసాద్, కటకం కిరీటి బాబు, సిహెచ్ మల్లేశ్వరి, ఇందిరా దేవి, గిరిజ, కుమారి, స్వరాజ్య లక్ష్మి, మహాలక్ష్మి, హైమావతి, పసుపులేటి శీను, ప్రగల్లపాటి కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో మెప్మా మహిళలు ఏర్పాటు చేసిన చేతి వృత్తుల స్టాల్స్ ప్రారంభం

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళా సాధికారత మారుతున్న ఆధునిక సమాజంలో కుటుంబ సమాజాభివృద్ధికి ఎంతో అవసరం అని ఏలేశ్వరం నగర పంచాయతీ టిడిపి చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అన్నారు చలమయ్య మాట్లాడుతూ, ఏలేశ్వరంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన చేతి వృత్తుల స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ



ఉన్నతికి పురుషులతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. అర్బన్ ప్రాంతాల్లో మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని కుటీర పరిశ్రమలు ప్రారంభించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అలమండ చలమయ్యతో పాటు మాజీ ఎంపీటీసీ సభ్యులు పాంద్రంకి అప్పారావు, మాజీ వార్డ్ నెంబర్ పట్టాను ఒక రాజు, మాజీ కౌన్సిలర్ కడిమి శెట్టి వాసు, పలివెల నూకరాజు, బూడి సూరిబాబు, కాకాడ నాగేశ్వరరావు, పైల శ్రీధర్, మెప్మా టిఎంసి సాయికుమార్, సి ఓ లు, ఆర్ పి లు ఉన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జాన్ మిల్టన్**

**భద్రాచలం, విశ్వ వాయిస్ న్యూస్ :** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో పర్యాటక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జాన్ మిల్టన్ హాజరై పర్యాటక రంగ ప్రాధాన్యతను, భద్రాచలం చుట్టుపక్కల ఉన్న చారిత్రక,




సాంస్కృతిక, మత, ఈ ప్రాంతంలోని ప్రకృతి సౌందర్య ప్రాంతాలను గురించి వివరించి, విద్యార్థులు టూరిస్ట్ గైడ్‌గా కూడా ఏ విధంగా ఉపాధి పొందవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి హావీలా, టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.కిరణ్ కుమార్, అధ్యాపకులు బాలాజీ, వేణు కృష్ణ, సురేష్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, వీరాస్వామి, నాగరాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు ఎవరు ?

**- ప్రభుత్వ స్కూల్లో చదివేవాడా ?**
**- విద్య దీవెన కొరకు ప్రైవేట్ స్కూల్లో చదువుకోవాలా..?**

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** డా.యార్లగడ్డ సురేష్ కుమార్. మానవ హక్కుల సంఘం (హెచ్. ఆర్. పి. సి.) ఎంప్లాయి సెల్ చైర్మన్ ఆంధ్రప్రదేశ్. స్కూలులో కాలేజీలో చదువుకునే వారికి ప్రభుత్వం చేసే సహాయం విద్య




దీవెన విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుంది. అదేవిధంగా ప్రభుత్వ స్కూల్లో,కాలేజీలు విద్యార్థులు ఎక్కువగా జాయినింగ్ జరిగేవి. ఈరోజు ప్రైవేట్ స్కూల్స్ లో, కాలేజీలో చదువుకునే వారికి విద్యా దీవెన ఇవ్వడం వలన ప్రభుత్వ కాలేజీలు స్కూలులో విద్యార్థులు లేకపోవడం జరుగుతుంది. పేద విద్యార్థులు చదువుకోవడం కోసం విద్య దీవెన ప్రభుత్వం ఇస్తున్నదా ?. లేక ప్రైవేట్ కాలేజీలు ప్రైవేట్ స్కూల్స్ డెవలప్ చేసుకోవడానికి ఇస్తుందా ?. దీనిని ఆలోచించి ప్రభుత్వం అధికారికంగా తీసుకోవాలని మానవ హక్కుల సంఘం కోరుకుంటున్నది. మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు హెచ్. ఆర్. పి.సి. తరపున కోరికనవి ఏమనగా ప్రభుత్వం డబ్బు వృధా కాకుండా ఉండాలంటే తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి గవర్నమెంట్ స్కూల్ చదువుకున్న వారికి మాత్రమే ఇవ్వాలని మా యొక్క కోరిక. ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రైవేట్ స్కూల్లో చదివించుకునేవారు చాలా ఎక్కువగా ఉన్నారు. ఆ తర్వాత ఇంజనీరింగ్ గవర్నమెంట్ యూనివర్సిటీలో అవకాశాలు కూడా వారికే కావాలి. ఐఐటి గవర్నమెంట్ యూనివర్సిటీలో అవకాశాలు కూడా వారికే కావాలి. డాక్టర్ గా చదవాలంటే గవర్నమెంట్ యూనివర్సిటీలో అవకాశాలు కూడా వారికే కావాలి. మీరు చేసే సహాయం వలన విద్యా దీవెన ఇవ్వడం వలన పేదవాలు నష్టపోవుచున్నారు. ఇంటర్మీడియట్ తర్వాత పేదవాడికి గవర్నమెంట్ యూనివర్సిటీలో అవకాశాలు దొరకపోవడం చాలా బాధాకరమైన విషయం. విద్య దీవెన గవర్నమెంట్ స్కూల్లో చదువుకునే వారికి మాత్రమే ఇవ్వాలి అని చెప్పడం జరుగుతుంది. ప్రభుత్వ స్కూల్ సిలబస్ ప్రకారంగా ప్రైవేట్ స్కూల్లో కూడా వర్తించే విధముగా చేయాలని మానసిక ఒత్తిడికి లోనైపోతున్నారని తల్లిదండ్రులు బాధపడుతున్నారు. దీని మీద కఠిన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘం కోరుకుంటున్నాము అని యార్లగడ్డ సురేష్ కుమార్ కోరారు.

## ఎస్.యానాం బీచ్‌ని పర్యాటక రంగంగా తీర్చి దిద్దుతాం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎస్ యానం బీచ్ను పర్యాటక కేంద్రంగా సుమారు రూ 2 కోట్ల అంచనా వ్యయంతో తీర్చిదిద్దడం జరుగుతుందని స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్.యానం బీచ్ వద్ద ఆడిటోరియం, రెస్టారెంట్, బీచ్ పార్కు మరియు వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ శంకుస్థాపన శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ బీచ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా మెరుగవుతాయని సూచించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వాన్ని పర్యాటక మంత్రిని జిల్లా కలెక్టర్‌ని ఒప్పించి పర్యాటక అభివృద్ధికి శ్రీకారం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. పెద్ద ఎత్తున సముద్రపు పోటు వాటర్ కలిగిన ఇంత పెద్ద బీచ్ స్థానికంగా ఎక్కడా లేదని, స్థానికంగా పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తే ఈ



ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆదివారం మరియు సెలవు దినాలలో బస్సు సర్వీసును కూడా పునరుద్ధరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న కట్టడాలను రీ మోడలింగ్ చేస్తూ రెండు ఎకరాల భూములలో ఆహ్లాదకరమైన పార్కును పర్యాటకుల నిమిత్తం నిర్మించడం జరుగుతుందన్నారు. వేదాంతం వారి సామాజిక కార్పొరేట్ నిధులతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పర్యాటక రంగ దినోత్సవం పురస్కరించుకొని కోటి రూపాయల అంచనా వ్యయంతో పంచాయతీరాజ్ ద్వారా చేపట్టనున్న పనులకు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిం చామన్నారు. ఎస్.యానం లో టూరిజం పరంగా ఒక ఆస్తి సృష్టించబడి ఎంతో మందికి జీవనోపాదులు కల్పించగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులు సహకారంతో ఈ ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు మెరుగుపడనున్నాయన్నారు. గ్రామస్తులకు ప్రాంతాన్ని క్లీనింగ్ ఎల్లప్పుడూ ఉంచాలని అప్పుడే పర్యాటకులు ఆకర్షితులు అవుతారని ఆయన సూచించారు. 24/7 ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో నిత్యం పరిశుభ్రతను పాటించాలన్నారు. అదేవిధంగా భద్రత కూడా అంతే ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ ప్రాంత సర్వేలో కూడా గ్రామస్తులు తోడ్పాటును అందించాలన్నారు. వివిధ కట్టడాలునిర్మించడానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి పర్యాటకపరంగా నాంది పలకడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్ల రమణబాబు, సర్పంచ్ స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో వందేభారత్ రైలును ఆపాలి

**- తుని ఎమ్మెల్యే యనమల దివ్య విజ్ఞప్తి**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రయాణీకుల సౌకుర్యార్థం భారత దేశంలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు వినియోగంలోకి వచ్చాయి. వీటికి రైల్వే ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో నడిచే వందేభారత్ రైళ్లల్లో ఆక్యుపెన్సీ కూడా ఎక్కువగానే ఉంటోంది. ఇప్పటికే సికింద్రాబాద్ – విశాఖపట్నం, కాచిగూడ – బెంగళూరు, సికింద్రాబాద్ – తిరుపతి మార్గాల్లో వందే భారత్ రైళ్లు నడుస్తూ ఉన్నాయి. అయితే సికింద్రాబాద్ – విశాఖపట్నం మధ్యన నడిచే వందే భారత్ రైలుకు విజయవాడ – రాజమండ్రి మధ్యలో ఒక్క స్టాప్ కూడా లేదు. దీంతో ఈ ప్రాంత వాసులు ఇబ్బందులు పడేవారు. త్వరగా వెళ్తామని వందే భారత్ రైలు ఎక్కి నప్పటికీ స్టాపింగ్ లేకపోవటంతో దూరపు స్టేషన్‌ల్లో దిగాల్సి వచ్చేది. సికింద్రాబాద్ – విశాఖపట్నం మార్గం మధ్యలో వరంగల్, ఖమ్మం, విజయవాడ జంక్షన్, రాజమండ్రి, సామర్లకోటలో మాత్ర



మే ఈ రైలు ఆగుతున్న నేపథ్యంలో ఏలూరు స్టేషన్‌లో కూడా వందే భారత్ రైలుకు హాల్టింగ్ సదుపాయాన్ని కల్పించాలని రైల్వే అధికారులను ప్రజలు కోరారు. ప్రయాణికుల ఇబ్బందులను పరిగణన లోనికి తీసుకున్న దక్షిణ మధ్య రైల్వే ఏలూరులోనూ ఈ రైలును ఆపాలని నిర్ణయం తీసుకుంది. వందే భారత్ రైలుకు ఏలూరులో హాల్ట్ సదుపాయం కల్పించింది. దీంతో ఇది ఏలూరు స్టేషన్లో ఆగుతోంది. ఈ రైలు మార్గం మధ్యలో ఈ రైలు ఆరుచోట్ల ఆగుతుంది. ఇంతకు ముందు ఐదు స్టేషన్లు ఉండగా… ఇప్పుడు ఏలూరు వచ్చి చేరడంతో ఆరుగా మారింది. వందే భారత్ రైలుకు ఏలూరులో హాల్టు ఇవ్వడంపై రైల్వే ప్రయాణీకుల్లో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏలూరు మాదిరిగానే కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలో కూడా వందే భారత్ రైలుకు హాల్ట్ కల్పించాలనే ప్రజల డిమాండ్ నానాటికీ అధికం అవుతోంది. ఫలితంగా పలువురు ప్రజానీకం తుని ఎమ్మెల్యే యనమల దివ్యను కోరారు. దీంతో కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కు యనమల దివ్య ప్రజల తరఫున ఓ విజ్ఞప్తి లేఖను రాసారు. అన్నవరంలోని శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి దర్శనానికి, అలాగే తుని మండలం లోవలోని తలుపులమ్మ అమ్మవారిని దర్శించు కునేందుకు రోజూ అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, వారికి తునిలో వందే భారత్ రైల్ ఆగడం ఎంతో ఉపయోగకరమని దివ్య తన లేఖలో పేర్కొన్నారు. ఈ విషయమై రైల్వే శాఖతో సంప్రదింపులు జరిపి అన్నవరంలో హాల్టు ఇప్పించాలని కాకినాడ ఎంపీ తంగేళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌ను తుని ఎమ్మెల్యే యనమల దివ్య కోరారు.

## జలతరంగిణి జలపాతంలో ప్రమాదానికి గురైన హారిణికి అరుదైన శస్త్ర చికిత్స

**- ప్రాణాపాయం నుంచి రోగిని కాపాడిన డాక్టర్ చంద్రమౌళి టీమ్**
**- అద్భుతమైన చికిత్స చేసి మాసోదరి ని కాపాడారని కృతజ్ఞతలు తెలిపిన సోదరుడు జీవన్ కుమార్**
**- ఎటువంటి ప్రమాదమైన మా హాస్పటల్ కు సకాలంలో తీసుకొస్తే ప్రత్యేక వైద్యం అందించగలం**
**- డాక్టర్ చంద్రమౌళి.టీ**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అరుదైన శస్త్ర చికిత్స అందించి మృత్యువుతో పోరాడుతున్న రోగికి మెరుగైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన సంఘటన రాజమహేంద్రవరం ఆర్ ఏ సి సి,( ఐ సి యు )ఇంటెన్స్ కేర్ హాస్పటల్లో చోటుచేసుకుంది. ఆర్ ఏ సి సి ఐ సి యు క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ తాటికొండ చంద్రమౌళి తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 22 న, ఏలూరులోని ఆశ్రమ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ 2వ సంవత్సరం చదువుతున్న 20 ఏళ్ల విద్యార్థిని, శ్రీకాకుళం, టెక్కలి గ్రామానికి చెందిన చింతాడ హరిణి, మారేడుమిల్లిలోని జలతరంగిణి జలపాతం వద్ద వరదల వలన ప్రమాదవశాత్తు జలపాతంలో పడి ప్రమాదానికి గురి అయింది. హరిణి, ఆమె స్నేహితులు, మరో నలుగురు వైద్య విద్యార్థులతో కలిసి భారీ వర్షాల కారణంగా ఒక్కసారిగా పొంగిపొర్లుతున్న నీటిలో చిక్కుకున్నారు. ముగ్గురు విద్యార్థినులు గల్లంతవగా, హరిణి ప్రాణాపాయస్థితిలో ఉండగా ఉటాహుటినా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు ఆమెను రాజమండ్రి అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ ఐసియు (ఆర్ ఏ సి సి ఐ సి యు)కి తరలించారు, డాక్టర్ చంద్రమౌళి తాటికొండ, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ ఆయన టీమ్ సభ్యులు ఈ కేసును ప్రత్యేకంగా దృష్టిసారించి అంకితభావంతో వైద్య సేవలు అందించారు. హరిణిని వెంటిలేటర్ సపోర్టుపై ఉంచారు. సకాలంలో ఇంటెన్సివ్ కేర్ పొందిన తరువాత, హరిణి చెప్పుకోదగ్గ కోలుకున్నారని ఇప్పుడు స్థిరంగా ఉందని ప్రకటించడానికి




సంతోషిస్తున్నామని డాక్టర్ చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆర్.ఎ.సి.సి,ఐ సి యు హాస్పటల్లో అత్యధిక పరికరాలతో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. సకాలంలో తమ వద్దకు రోగిని తీసుకువస్తే మెరుగైన వైద్య సేవలు అందించి వారిని కాపాడగలమని అన్నారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన ప్రజలు తమ హాస్పిటల్ అందించే వైద్య సౌకర్యాలు వినియోగించు కోవాలని సూచిం చారు. హరిణి సోదరుడు చింతాడ జీవన్ కుమార్ మాట్లాడుతూ ఆర్ఏసిసిఐసి యు వైద్యులు డాక్టర్ టి చంద్రమౌళి అందించిన అరుదైన చికిత్స వలన తన చెల్లి హరిణికోలుకుందని ఆనందం వ్యర్థం చేశారు. ఊపిరితిత్తుల్లో నీరు చేరి కోమాలోకి చేరిన హరిణిని ఆర్ఏసిసిఐసియు హాస్పిటల్కు తీసుకు వచ్చినట్టు తెలిపారు. ఆమెకు అత్యాధునిక పరికరాలతో ఊపిరి తిత్తుల్లో చేరిన నీటిని మొత్తం బయటకు తీసి సకాలంలో వైద్య సేవలు అందించారని పేర్కొన్నారు. డాక్టర్ టి చంద్రమౌళి టీమ్ అందించిన వైద్యసేవలన వల్లే తన సోదరి హరిణి తిరిగి కోలుకుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రమౌళి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

### ఆ టీమిండియా స్టార్ కోసం

## 58 కిలోమీటర్లు సైకిల్ తొక్కిన టెన్త్ క్లాస్ అబ్బాయి!



**బెంగళూరు:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అతనికి భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. చాలా సందర్భాల్లో ఈ విషయం స్పష్టమైంది. శత్రు దేశం పాకిస్థాన్‌లోనూ విరాట్ కోహ్లీ అంటే పడి చచ్చే ఫ్యాన్స్ ఉన్నారు. తాజాగా విరాట్ కోహ్లీని చూసేందుకు పదో తరగితి చదువుతున్న ఓ అబ్బాయి ఏకంగా 58 కిలోమీటర్ల పాటు సైకిల్ తొక్కాడు. ప్రస్తుతం ఈ కుర్రాడి వ్యవహారం సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమైంది. బంగ్లాదేశ్‌తో కాన్పూర్ వేదికగా శుక్రవారం రెండో టెస్ట్ ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌కు హాజరై తన అభిమాన ఆటగాడు విరాట్ కోహ్లీని చూడాలని, కార్తీకేయ అనే టెన్త్ క్లాస్ అబ్బాయి ఏకంగా 58 కిలోమీటర్లు సైకిల్ తొక్కాడు. ప్రస్తుతం ఈ కుర్రాడి కథనానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఉన్నావో అనే ప్రాంతానికి చెందిన కార్తీకేయకు విరాట్ కోహ్లీ అంటే పిచ్చి అభిమానం. బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు ఒక్కడే సైకిల్‌పై కాన్పూర్ వచ్చాడు. పర్సనల్ సేఫ్టీకి ప్రాధాన్యత కూడా ఇచ్చాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్.. వర్షంతో మ్యాచ్ నిలిచిపోయే సమయానికి 35 ఓవర్లలో 3 వికెట్లకు 107 పరుగులు చేసింది. క్రీజులో మోమినల్ హక్(40 నాటౌట్), ముష్ఫికర్ రహీమ్(6 బ్యాటింగ్) ఉన్నారు. నజ్ముల్ హొస్సేన్ షాంటో(31), షెడ్‌మన్ ఇస్లామ్(24), జకీర్ హసన్(0) దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా.. రవిచంద్రన్ అశ్విన్ ఓ వికెట్ పడగొట్టాడు. శనివారం కూడా వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉంది. మ్యాచ్ ప్రారంభమైన తొలి మూడు రోజులు వర్షం కురుస్తుందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. భారత్ తుది జట్టులో ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌ను కొనసాగించింది.

## కెప్టెన్‌గా చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ



**ముంబై :** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. బంగ్లాదేశ్‌తో కాన్పూర్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌తో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన రోహిత్ శర్మ అనూహ్యంగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దాంతో 60 ఏళ్ల తర్వాత కాన్పూర్ వేదికగా ఓ టెస్ట్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న తొలి భారత కెప్టెన్‌గా నిలిచాడు. 1964లో మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ.. కాన్పూర్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో చివరిసారిగా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆ తర్వాత మరే భారత సారథి కాన్పూర్ వేదికగా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోలేదు. ఇన్నాళ్లకు రోహిత్ శర్మ ఆ పని చేసి చరిత్రకెక్కాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లోనూ టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకుంటుందని అంతా భావించారు. కానీ రోహిత్ శర్మ అనూహ్య నిర్ణయంతో అందరికి షాకిచ్చాడు. గత 9 ఏళ్లలో భారత గడ్డపై ఓ టెస్ట్ మ్యాచ్‌లో టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోవడం ఇదే తొలిసారి. 2015లో బెంగళూరు వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. సాధారణంగా భారత్ గడ్డపై టాస్ గెలిచిన జట్లు ముందుగా బ్యాటింగ్ చేసేందుకు ఆసక్తి చూపుతాయి. స్పిన్‌కు అనుకూలంగా ఉండే వికెట్లపై నాలుగో ఇన్నింగ్స్ ఆడటం కష్టమవుతుందని ఈ పనిచేస్తాయి. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్.. వర్షంతో మ్యాచ్ నిలిచిపోయే సమయానికి 35 ఓవర్లలో 3 వికెట్లకు 107 పరుగులు చేసింది. క్రీజులో మోమినల్ హక్(40 నాటౌట్), ముష్ఫికర్ రహీమ్(6 బ్యాటింగ్) ఉన్నారు. నజ్ముల్ హొస్సేన్ షాంటో (31), షెడ్‌మన్ ఇస్లామ్(24), జకీర్ హసన్(0) దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా.. రవిచంద్రన్ అశ్విన్ ఓ వికెట్ పడగొట్టాడు. శనివారం కూడా వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉంది. మ్యాచ్ ప్రారంభమైన తొలి మూడు రోజులు వర్షం కురుస్తుందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. భారత్ తుది జట్టులో ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌ను కొనసాగించింది.

## చరిత్ర సృష్టించిన కామిందు మెండిస్..



**ముంబై:** శ్రీలంక రైజింగ్ స్టార్ కామిందు మెండిస్ సంచలనాలు నమోదు చేస్తున్నాడు. టెస్టు క్రికెట్ అరంగేట్రంలో వరుసగా ఎనిమిది టెస్టుల్లో 50ం స్కోరు సాధించిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించిన 24 గంటల్లోపే.. మరో అరుదైన ఘనత సాధించాడు. ఈ సారి దిగ్గజ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ రికార్డును బద్దలు కొట్టాడు. గాలె వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో శతకంతో కదంతొక్కి మరో రికార్డు అందుకున్నాడు. 25 ఏళ్ల కామిందు మెండిస్ టెస్టుల్లో 13 ఇన్నింగ్స్‌ల్లోనే అయిదు సెంచరీలు బాదేశాడు. ఈ క్రమంలో ఇన్నింగ్స్‌ల పరంగా అత్యంత వేగంగా అయిదు శతకాలు సాధించిన మూడో ప్లేయర్‌గా దిగ్గజ ఆటగాళ్లు డాన్ బ్రాడ్‌మన్, జార్జ్ హెడ్లీలతో సమంగా నిలిచాడు. బ్రాడ్‌మన్, హెడ్లీ కూడా 13 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత అందుకున్నారు. ఈ జాబితాలో అగ్రస్థానంలో ఎవర్టన్ వీక్స్ ఉన్నాడు. ఎవర్టన్ 10 ఇన్నింగ్స్‌ల్లో అయిదు టెస్టు సెంచరీలు బాదాడు. ఇక హెర్బర్ట్ స్క్లిఫ్, రాబర్ట్ హెవీ ఉమ్మడిగా రెండో స్థానంలో ఉన్నారు. వీరిద్దరు 12 ఇన్నింగ్స్‌ల్లో అయిదు శతకాలు సాధించారు. కాగా, ఆసియాలో అత్యంత వేగంగా ఈ ఘతన సాధించిన ఆటగాడు కామిందు మెండిస్. అంతకుముందు ఈ రికార్డు పాకిస్థాన్ ప్లేయర్ ఫవాద్ అలామ్ పేరిట ఉండేది. ఫవాద్ 22 ఇన్నింగ్స్‌ల్లో అయిదు టెస్టు సెంచరీలు బాదాడు. ఇక శ్రీలంక తరఫున గతంలో అరవింద డిసిల్వా (38 ఇన్నింగ్స్‌ల్లో) ఈ రికార్డు ఉంది. కాగా, కామిందు మెండిస్ ఈ ఏడాది అత్యధిక టెస్టు సెంచరీలు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. జో రూట్ (4) రికార్డును అధిగమించాడు. ఇక టెస్టుల్లో 1000 పరుగులు వేగంగా సాధించిన ఆసియా క్రికెటర్‌గా మెండిస్ రికార్డులకెక్కాడు. ఓవరాల్‌గా 13 ఇన్నింగ్స్‌ల్లో 900ం మార్క్‌ను అందుకున్న ఏడో క్రికెటర్ మెండిస్. ఆసియాలో ఈ ఘనత వేగంగా సాధించిన రికార్డు గతంలో వినోద్ కాంబ్లే (14 ఇన్నింగ్స్‌ల్లో) పేరిట ఉంది. కామిందు మెండిస్ గత ఎనిమిది టెస్టుల్లో 61 (ఆస్ట్రేలియాపై), 102, 164 (బంగ్లాదేశ్), 92లి (బంగ్లాదేశ్), 113 (ఇంగ్లండ్), 74 (ఇంగ్లండ్), 64 (ఇంగ్లండ్), 114 (న్యూజిలాండ్), 154లి (న్యూజిలాండ్)పై 50ం స్కోరు సాధించాడు.

## బంగ్లాదేశ్ సూపర్ ఫ్యాన్‌ను చితకబాదిన భారత అభిమానులు !



**కాన్పూర్:** కాన్పూర్ వేదికగా భారత్-బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టుకు హాజరైన బంగ్లా సూపర్ ఫ్యాన్ 'టైగర్ రాబి' ఆసుపత్రిలో చేరాడు. స్థానిక టీమిండియా అభిమానులు దాడి చేయడంతో అతను ఆసుప్రతి పాలయ్యాడని తెలుస్తోంది. అపస్మారక స్థితిలో ఉన్న టైగర్ రాబిను భద్రతా సిబ్బంది దగ్గరలో ఉన్న హాస్పిటల్‌లో చేర్చారు. నివేదిక ప్రకారం.. తొలి రోజు ఆట ఆరంభంలో రాబికి, స్థానిక టీమిండియా అభిమానులకు గొడవ అయినట్లు తెలుస్తోంది. సీ బ్లాక్‌లో ఉన్న రాబి బంగ్లాదేశ్ జాతీయ జెండాను ఊపుతూ, మద్దతుగా నినాదాలు చేశాడు. ఈ క్రమంలో తన ముందు స్టాండ్స్‌లో ఉన్న ప్రేక్షకులతో వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత లంచ్ బ్రేక్‌లో కొందరు అభిమానులు రాబిపై దాడికి దిగారని సమాచారం. ఆసుపత్రికి వెళ్తూ బంగ్లాదేశ్ సూపర్ ఫ్యాన్ టైగర్ రాబి మీడియాతో మాట్లాడారు. పొత్తికడుపులో, వీపున బలంగా కొట్టారని, దీంతో ఊపిరి తీసుకోవడం కష్టమైందని రాబి చెప్పారు. పోలీసులు, భద్రతా సిబ్బంది తనని ఆసుపత్రికి తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. అయితే పోలీసు అధికారులు దీనిపై స్పందిస్తూ.. దాడి జరిగిందని ఇంకా నిర్ధారణ కాలేదని అన్నారు. రాబి డీహైడ్రేషన్ వల్ల కూడా బాధపడుతున్నాడని చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మ్యాచ్‌లను నిర్వహించకుండా అడ్డుకుంటామని హిందు మహా సభ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాన్పూర్ మైదానానికి పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. భారత్, బంగ్లా ఆటగాళ్లకు మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. మైదానంలోనూ భద్రతా సిబ్బందిని పెంచారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ ఓడి బ్యాటింగ్ చేస్తున్న బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 35 ఓవర్లకు మూడు వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను అంపైర్లు నిలిపివేశారు. మైదానాన్ని కవర్లతో కప్పి ఉంచారు. ఇవాళ తడి ఔట్ ఫీల్డ్, వెలుతురులేమి కారణాలతోనూ ఆటకు అంతరాయం కలిగింది. ప్రస్తుతం ముష్ఫికర్ రహీమ్ (6), మోమినుల్ హక్ (40) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు, అశ్విన్ ఒక వికెట్ తీశారు. బంగ్లా కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో (31), ఓపెనర్లు జకీర్ హసన్ (0), షాద్మాన్ (24) పరుగులు చేశారు.


## చేనేతలను ఆదరించాలి

### - సిటీ ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** చేనేత వస్త్రాలను, హస్తకళలను ఆదరించి వారికి తోడ్పాటు అందించాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండ బాబు) అన్నారు. శుక్రవారం కాకినాడ దేవాలయం వీధిలో ఉన్న శ్రీ పైండా చలమయ్య శ్రీనివాస కళ్యాణం మండపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ హ్యాండ్లూమ్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న దుకాణ సముదాయాలన్నీ పరిశీలించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ చేనేతలను కొనుగోలు చేసి తద్వారా సంప్రదాయం, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలంతా ఈ ప్రదర్శనను తిలకించి కొనుగోలు చేసి వాటిని ప్రోత్సహించాలని కొండబాబు సూచించారు. ఈ ప్రదర్శన అక్టోబర్ 13వ తేదీ వరకు ఉంటుందని దీన్ని సద్వినియోగ పరుచుకోవాలని మేనేజర్ ఎ సింహాద్రి, యాజమాన్యం యాజమాని బి సురేష్ చెప్పారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



**టి.నరసాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థులు విద్యతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ ఎం.జయబాబు సూచించారు. మండలంలోని బొర్రంపాలెం జెడ్‌పి హైస్కూల్లో శుక్రవారం పోలీసులు బాలబాలికలకు పోక్సో, పలు చట్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా కొన్ని నేరాలను అదుపు చేయవచ్చన్నారు. ఎఎస్ఐ వి.విజరు కుమార్ ఉన్నారు.

### మచిలీపట్నం-రేపల్లే రైల్వే లైన్" అంశంపై

## మంత్రితో భేటీ అయిన ఎంపీ బాలశౌరి



**కృష్ణా, విశ్వం వాయిస్ న్యూస్:** కృష్ణా జిల్లా దివిసీమప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన మచిలీపట్నం - రేపల్లె రైల్వేలైన్ నిర్మాణంపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఢిల్లీలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి శుక్రవారం భేటీ అయ్యారు. ఇప్పటికే ఓ దఫా గత నెలలో రైల్వే మంత్రిని భేటీ అయిన ఎంపీ బాలశౌరి మరోసారి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం -రేపల్లె రైల్వే లైన్ నిర్మాణం ఆవశ్యకతను, ప్రాజెక్టుకు సంబంధించిన రూట్‌మ్యాప్‌లను మంత్రికి వివరించి పలు వివరాలను ఎంపీ అందజేశారు. ఈ మేరకు మచిలీపట్నం ఎంపీ కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన విడుదల చేశారు. మచిలీపట్నం-రేపల్లె లైనుకు సంబంధించి సర్వే పనులను త్వరతగతిన పూర్తి చేసి డీపీఆర్ తయారు చేసే విధంగా చొరవచూపాలని ఆ విధంగా అధికారులకు ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని ఎంపీ కోరారు. మచిలీపట్నం నుంచి రేపల్లెకు రైల్వే లైన్ దశాబ్దాల నుంచి పెండింగ్‌లో ఉన్న డిమాండ్ అని ఈ లైను ఏర్పాటు చేస్తే దివిసీమ ప్రజల చిరకాల కోరిక తీరుతుందని ఎంపీ బాలశౌరి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి వివరించారు. ఈ అంశంపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు. గత కొన్ని దశాబ్దాలుగా కృష్ణా జిల్లా ప్రజలు, దివిసీమ వాసులు ఈ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ఎదురుచూస్తున్నారని ఎంపీ బాలశౌరి అన్నారు. వారి కలసాకారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని ఎంపీ బాలశౌరి చెప్పారు. అధికారులకు అన్ని విధాలుగా సహకారం అందజేసి రైల్వే లైన్ ఏర్పాటు కోసం చర్యలు చేపడతానని అన్నారు. మచిలీపట్నం నుంచి వయా గుడివాడ, విజయవాడ, తెనాలి చేరుకోవాలంటే సుమారు 120కి. మీ ప్రయాణినించాలని ఎంపీ బాలశౌరి తెలిపారు. అదే మచిలీపట్నం రేపల్లె రైల్వే లైను ఏర్పాటు చేస్తే తెనాలి చేరుకోవడానికి చాలా వరకు దూరం, సమయం కలిసి వస్తుందని అక్కడి నుంచి చెన్నై, తిరుపతి, ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సులువుగా ఉంటుందని ఎంపీ తెలిపారు. ప్రధానంగా విజయవాడ జంక్షన్ మీద ట్రాఫిక్ భారం పడకుండా ఉంటుందన్నారు. ప్రయాణికులే కాకుండా.. ముఖ్యంగా మత్స్య సంపద అయిన చేపలు, రొయ్యలు రవాణా చేసేందుకు సులువుగా ఉంటుందని ఎంపీ బాలశౌరి అన్నారు. త్వరలో పోర్టు నిర్మాణం కూడా పూర్తి కావస్తున్నందున, ఈ రైల్వే లైన్ సరకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఎంపీ విన్నపంపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి**

మచిలీపట్నం -రేపల్లె రైల్వే లైన్ నిర్మాణం సాధ్యాసాధ్యాలను తెలుసుకుని కావలసిన వనరులు, ఇతర వివరాలు సేకరిస్తామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలోని ఎంపీ బాలశౌరికి లేఖ రూపంలో తెలిపారు. త్వరితగతిన అధికారులకు ఆదేశాలు అందజేసి రైల్వే లైన్ ఏర్పాటు అంశంపై స్టడీ చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ రైల్వే లైన్ నిర్మాణంపై అధ్యయం చేస్తామని ఎంపీ బాలశౌరికి తెలియజేశారు. ఈక్రమంలో మరోసారి ఎంపీ బాలశౌరి కేంద్ర రైల్వే మంత్రితో భేటీ అయ్యి రైల్వే లైను నిర్మాణం అంశాన్ని మంత్రికి గుర్తు చేశారు. దీంతో రైల్వే లైన్ నిర్మాణంపై అధ్యయం చేసే పనులు అతి త్వరలోనే ప్రారంభం అవుతాయని ఎంపీ బాలశౌరి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గిరిజనేతరుడిపై చర్యలు తీసుకోవాలి




**బుట్టాయగూడెం, విశ్వం వాయిస్ న్యూస్:** గిరిజనుల సాగులో ఉన్న, పట్టాలున్న భూముల్లో వ్యవసాయం చేయనివ్వకుండా అడ్డుపడుతున్న గిరిజనేతరుడు దొడ్డి పూర్ణచంద్రరావుపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెంచుగూడెం గ్రామానికి చెందిన గిరిజనులు సాగుచేస్తున్న 4-76 సెంట్ల భూమిలో రాష్ట్ర ప్రభుత్వం 2004వ సంవత్సరంలో డి పట్టా, పాసుపుస్తకాలు ప్రస్తుతం అడంగులు వన్ బి నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ భూముల్లో గిరిజనేతరుడు దొడ్డ పూర్ణచంద్రరావు వ్యవసాయం చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారన్నారు. రెండు సంవత్సరాల క్రితం గిరిజనులపై దాడి చేయడంతో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయటం కూడా జరిగిందని, అయినప్పటికీ అధికారులు మారినప్పుడల్లా ఫిర్యాదులు చేసి గిరిజనులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసా య కార్మిక సంఘం నాయకురాలు తామ ముత్యాలమ్మ మాట్లాడుతూ గిరిజనులపై ఈ రకమైన వేధింపులు చేయటం గిరిజనేతరులకు పరిపాటిగా మారిందన్నారు.

## జడ్పీ సీఇఓగా లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ (సిఇఓ)గా వివివిఎస్ లక్ష్మణ రావు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కాకినాడ నగరంలో ఉన్న జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్కు చేరుకుని బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు ఇంచార్జ్ జిల్లా పరిషత్ సీఇఓ పాఠంశెట్టి నారాయణరావు బాధ్యతలు అప్పగించారు. లక్ష్మణరావు డ్వామా విభాగంలోని గరివిడి క్లస్టర్లో ఏపీడిగా పనిచేస్తూ పదోన్నతిపై సిఇఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్లో ఉన్న వివిధ విభాగాల అధిపతులతోనూ ప్రజా ప్రతినిధులతో జిల్లాపై సమగ్ర విశ్లేషణ సేకరించి ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని సిఇఓ లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా సిఇఓ లక్ష్మణరావును జిల్లా పరిషత్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతించారు. అనంతరం సిఇఓ లక్ష్మణరావు జిల్లా కలెక్టర్ను కలిసేందుకు బయలుదేరారు.

## సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి



**చింతలపూడి, విశ్వం వాయిస్ న్యూస్:** సీసీ రోడ్లు, డ్రెయిన్స్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఎ సొంగ రోషన్‌కుమార్ అన్నారు. చింతలపూడి ఎంఎల్ఎ కార్యాలయం వద్ద శుక్రవారం కామవరపుకోట మండలం ఎన్ఆర్ఇజిఎస్ కాంట్రాక్టర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ వచ్చిందని అన్నారు. ప్రజలను దృష్టిలో పెట్టుకొని రోడ్లు, డ్రెయిన్స్ నిర్మాణ పనులు పారదర్శకంగా జరగాలని అన్నారు. సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణ విషయంపై పలు సూచనలు చేశారు. రోడ్లు నాణ్యతగా ఉండాలని, ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా ప్రజల శ్రేయస్సును కాంట్రాక్టర్స్ దృష్టిలో పెట్టుకొని పనులు వేగవంతంగా, నాణ్యతగా జరిగేటట్లు చూసే బాధ్యత మీపై కూడా ఉందని పేర్కొన్నారు.

# 'దేవర' మూవీ రివ్యూ




నటీనటులు: జూనియర్ ఎన్టీఆర్-జాన్వి కపూర్-సైఫ్ అలీఖాన్-ప్రకాష్ రాజ్-అజయ్-శ్రీకాంత్-:శ్రుతి మరాఠె-కలైయరసన్-గెటప్ శీను-సుదేవ్ నాయర్-నరేన్ తదితరులు సంగీతం: అనిరుధ్ రవిచందర్ ఛాయాగ్రహణం: రత్నవేలు నిర్మాతలు: మిక్కిలినేని సుధాకర్- హరికృష్ణ- నందమూరి కళ్యాణ్ రామ్ రచన-దర్శకత్వం: కొరటాల శివ కొంత విరామం తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకు ఓ పెద్ద సినిమా వచ్చింది. అదే.. దేవర. 'జనతా గ్యారేజ్' తర్వాత జూనియర్ ఎన్టీఆర్-కొరటాల శివ కలయికలో తెరకెక్కిన క్రేజీ మూవీ ఇది. భారీ అంచనాల మధ్య ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం.. ఆ అంచనాలను ఏ మేర అందుకుందో చూద్దాం పదండి. కథ: బయటి ప్రపంచానికి దూరంగా.. సముద్రం ఒడ్డున ఉండే నాలుగు ఊర్లను కలిపి ఎర్ర సముద్రం అని పిలుచుకుంటారు అక్కడి జనం. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ వాళ్లు మన దేశం నుంచి కొల్లగొట్టి సముద్ర మార్గంలో తరలిస్తున్న దేశ సంపదను వారి నుంచి దోచుకుని సామాన్య జనానికి పంచడం ద్వారా ఇక్కడి వాళ్లు మంచి ప్రాచుర్యం పొందుతారు. కానీ కాల క్రమంలో సముద్రం మీద అక్రమంగా రవాణా అయ్యే వస్తువులను పట్టుకొచ్చి వాటి యజమానులకు అందించడం ఈ ఎర్రసముద్రంలో కొందరి జీవనాధారంగా మారుతుంది. ఐతే తాము చేస్తున్నది ఎంత పెద్ద తప్పిదమో కొంత ఆలస్యంగా గ్రహించిన ఈ బృంద నాయకుడు దేవర (జూనియర్ ఎన్టీఆర్).. ఇకపై ఈ పని ఆపేయాలని ఎర్రసముద్రంలో అల్టిమేటం జారీ చేస్తాడు. కానీ ఆ బృందంలోని భైరా (సైఫ్ అలీఖాన్)తో పాటు మరి కొందరికి దేవర ఆలోచన నచ్చదు. దీంతో వాళ్లు దేవరకు ఎదురెళ్తారు. ఈ క్రమంలో దేవర హఠాత్తుగా అదృశ్యమవుతాడు. దేవర ఆచూకీ కోసం భైరా.. తన మనుషులు వెతుకుతూనే ఉంటారు. మరోవైపు దేవరకు పూర్తి భిన్నమైన వ్యక్తిత్వం ఉన్న అతడి కొడుకు వర (ఎన్టీఆర్) ద్వారానే దేవర ఆచూకీ కనుగొనాలని ఎత్తుగడ వేస్తాడు భైరా. ఆ ఎత్తుగడ ఏంటి.. ఇంతకీ దేవర ఏమయ్యాడు.. భైరా పన్నాగం పారిందా.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి. కథనం-విశ్లేషణ: మనం ఎప్పుడూ చూసే మనుషులను.. పరిస్థితులను.. సంఘటలను.. తెర మీద చూపిస్తే ప్రేక్షకులు ఈజీగా రిలేట్ చేసుకుని ఆ సినిమాతో కనెక్ట్ అయ్యేలా చేయడం ఒక ఎత్తు. ఇది ఎన్నో ఏళ్ల నుంచి జరుగుతున్న సాధారణ క్రతువే. ఐతే దీనికి భిన్నంగా ఒక ఊహాజనిత ప్రపంచాన్ని సృష్టించి.. అందులోని మనుషులను.. పరిస్థితులను.. సంఘటనలను గమ్మత్తుగా చూపించడం ద్వారా ప్రేక్షకులకు ఒక భిన్నమైన అనుభూతిని కలిగించడం మరో ఎత్తు. ఇప్పుడు చాలా మంది ఫిలిం మేకర్స్ రెండో మార్గాన్ని సక్సెస్ మంత్రగా ఎంచుకుంటున్నారు. 'బాహుబలి', 'కేజీఎఫ్' లాంటి చిత్రాలు ఇందుకు స్ఫూర్తిగా నిలిచాయి. ఐతే నేపథ్యం ఎంత కొత్తగా అనిపించినా.. సాంకేతికంగా ఎంత మాయాజాలం చేసినా.. ఆ ప్రపంచంతో ప్రేక్షకులు ఏదో ఒక రకంగా రిలేటవడం.. అక్కడ చూపించే పాత్రలతో ఎమోషనల్ కనెక్ట్ ఏర్పడడం చాలా కీలకం. అది జరిగినపుడు ఈ కొత్త ప్రపంచం తాలూకు హంగులు ఆకర్షణగా మారి సినిమాకు మంచి ఫలితం దక్కుతుంది. కానీ ఆ ఎమోషనల్ కనెక్ట్ ఏర్పడనపుడు.. ఆ ప్రపంచం కృత్రిమంగా తయారై మొత్తం వ్యవహారమే చెడిపోతుందనడానికి 'ఆచార్య' సినిమా ఓ ఉదాహరణగా నిలిచింది. ఒకసారి ప్రయత్నించి ఫెయిలైన కొరటాల శివ.. పంతం పట్టి మళ్లీ అలాంటి ఓ కొత్త ప్రపంచాన్నే సృష్టించి ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని పంచాలని 'దేవర'తో ట్రై చేశాడు. ఈసారి ఆయన ప్రయత్నం కొంచెం మెరుగైన ఫలితాన్నందించింది. 'దేవర'లో చూపించే మరో ప్రపంచం ప్రేక్షకు లను మైమరిచిపోయేలా చేయదు. అలా అని నిరాశపరచదు. మూడు గంటల పాటు ఓ మోస్తరు వినోదంతో టైంపాస్ అయితే చేయిస్తుంది. బయటి ప్రపంచానికి దూరంగా అనగగనా ఓ ఎర్ర సముద్రం.. బ్రిటిష్ వాళ్లు కొల్లగొట్టి సముద్ర మార్గాన తరలించే దేశ సంపదను దోచుకునిపేద ప్రజలకు పంచే అక్కడి యోధులు.. కానీ కాల క్రమంలో ఓడల్లో సరకును దోచుకోవడాన్ని వృత్తిగా మార్చుకుని దొంగలుగా పేరు పడ్డ ఈ యోధుల వారసులు.. వారి మధ్య ఓ సంఘర్షణ.. అందులోంచి పుట్టుకొచ్చిన ఒక హీరో.. ఓ విలన్.. ఇలా సినిమా మొదలైన తీరు చూస్తే కొరటాల శివ కొంచెం భిన్నంగా.. భారీగా అనిపించే సెటప్ తో కథ పరంగా కసరత్తు గట్టిగానే చేసినట్లు అనిపిస్తుంది. ఈసారి కూడా 'ఆచార్య' తరహా కృత్రిమత్వపు ఛాయలు కొంత కనిపించినా.. అది శ్రుతి మించకుండా చూసుకున్నాడు కొరటాల. సముద్రం నేపథ్యంలో విజువల్స్ కొత్తగా అనిపించడం.. కథలో తరచుగా ఓ మలుపు రావడం.. ఓ పెద్ద యాక్షన్ ఘట్టం పడడం.. అనిరుధ్ ఎనర్జిటిక్ బీజీఎం సినిమాలో ప్రేక్షకుల దృష్టిమర లకుండా.. ఊపు తగ్గకుండా చూశాయి. ఐతే నేపథ్యం భిన్నంగా అనిపించినా.. కథ పరంగా వైవిధ్యం లేకపోవడం.. కథనం కూడా మామూలుగా సాగిపోవడం నిరాశ కలిగిస్తుంది. మూడు గంటల సుదీర్ఘ నిడివితో సాగిన సినిమాలో సన్నివేశాలు ఏదో అలా సాగి పోతుంటాయి తప్ప.. వారెవా అనిపించే ఎపిసోడ్లు లేకపోవడంతో 'దేవర' గ్రాఫ్ ను తగ్గిస్తుంది. జూనియర్ ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన 'దేవర' సినిమాలో పెద్ద ఎన్టీఆర్ పాత్రే కథకు అత్యంత కీలకం. ఆ పాత్ర సినిమాలో కనిపించేది తక్కువ సమయమే అయినా.. దాని తాలూకు ప్రభావం సినిమా అంతా కొనసాగుతుంది. ఐతే ఆ పాత్రను ఇంకా బాగా ఎస్టాబ్లిష్ చేసి ప్రేక్షకులకు బలంగా రిజిస్టర్ చేయాల్సింది. కథ.. పాత్రలు.. మలుపుల పరంగా 'బాహుబలి' స్ఫూర్తి కనిపిస్తుంది కానీ.. ఆ సినిమాలో మాదిరి ప్రధాన పాత్రతో ప్రేక్షకులకు ఎమోషనల్ కనెక్ట్ ఏర్పరచలేకపోయాడు కొరటాల శివ. యాక్షన్ ఘట్టాలను చాలా బాగా డిజైన్ చేశారు.. చిత్రీకరణ కూడా అత్యున్నత స్థాయిలో సాగింది కానీ.. ఆ యాక్షన్ ఘట్టాలకు ముందు అవసరమైన బిల్డప్ మాత్రం సరిగా జరగలేదు. ప్రేక్షకుల్లో భావోద్వేగాలు పెరిగి.. ఇప్పుడు హీరో విజృంభించాలి అనిపించేలా సన్నివేశాలను బిల్డ్ చేసి ఉంటే.. అత్యున్నత స్థాయిలో తెరకెక్కిన యాక్షన్ ఘట్టాలు మరింత కిక్కు ఇచ్చేవి. అందరిలో ఒకడిలా ఉన్న హీరోలో ఒక పరివర్తన రావడానికి బలమైన కారణం కనిపించదు. ఆ మార్పు తర్వాత అతను ఒక నాయకుడిగా.. ప్రత్యేకమైన వ్యక్తిగా మారే క్రమాన్ని ఇంకా బలంగా చూపించాల్సింది. దేవర పాత్రకు అవసరమైన వెయిట్ ఎన్టీఆర్ తన పెర్ఫామెన్స్ తో తీసుకొచ్చినా కొరటాల తన వైపు నుంచి ఇంకా ఆ పాత్రను పుష్ చేయాల్సిందనిపిస్తుంది. దేవర గురించి అందరూ ఆహా ఓహో అని చెప్పడం.. విపరీతమైన బిల్డప్ ఇవ్వడమే తప్ప.. దృశ్యరూపంలో దాన్ని ఫీల్ కాలేం. హీరోతో స్నేహంగానే ఉంటూ తనను వెన్ను పోటు పొడిచే విలన్ వ్యవహారం ఎన్నో సినిమాల్లో చూసిందే కాబట్టి సైఫ్ అలీఖాన్ పాత్ర సాధారణంగానే అనిపిస్తుంది. కథ.. సెటప్ పరంగా 'ఆచార్య'తో పోలికలు కనిపించినప్పటికీ.. ఎక్కడా బోర్ కొట్టించకుండా సాగిపోవడం.. ఏ సన్నివేశం భరించలేని విధంగా లేకపోవడంతో ప్రేక్షకులకు టైంపాస్ అయిపోతుంది. ఎర్రసముద్రం నేపథ్యంలో కథ మొదట్లోనే ప్రేక్షకులను సినిమాలో ఇన్వాల్వ్ చేయిస్తుంది.

సినీ వాయిస్ CINEMA

# 'లైగర్' బ్యూటీ కిల్ చేస్తోందిగా

లైగర్ చిత్రంతో దక్షిణాదికి సుపరిచితమైన అనన్య పాండే, ఇటీవల సిని మాలతో కంటే ప్రేమ వ్య వహారాలతోనే ఎక్కువగా చర్చల్లో నిలు స్తోంది లైగర్ చిత్రంతో దక్షిణాదికి సుపరిచితమైన అనన్య పాండే, ఇటీవల సినిమాలతో కంటే ప్రేమ వ్యవహా రాలతోనే ఎక్కువగా చర్చల్లో నిలుస్తోంది. ఆదిత్య రాయ్ కపూర్ నుంచి విడిపోయిన ఈ బ్యూటీ ఆ తర్వాత హార్దిక్ పాండ్యాతో డేటింగ్ మొద లెట్టిందని గుసగుసలు వినిపిం చాయి. అయితే తనపై వచ్చే పుకార్లను ఈ భామ ఖండించనూ లేదు.. నిజమేనని అంగీకరించలేదు. కనీసం స్పందించనూ లేదు. ఇటీవలే కాల్ మీ బే అనే చిత్రంతో ఈ సన్నజాజి సో యగం అభిమానుల ముందుకు వచ్చింది. ఈ సినిమా పాజిటివ్ టాక్ ని తెచ్చుకుంది. అనన్య నట నకు మంచి పేరొచ్చింది. ఇది ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగు అవుతోంది. కిల్ లాంటి విమర్శకుల ప్ర శంసలు పొందిన చిత్రంతో పాటుగా కాల్ మీ బే ఓటీటీలోను చక్కని ఆదరణ పొందు తోంది. ఇక తన సినిమాల ప్రచారంలో భాగంగా నిరంతరం అనన్య సోషల్ మీడియాల్లో వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. అనన్య కిల్లింగ్ లుక్ అభిమానుల్లో వైరల్ గా మారుతోంది. స్లిమ్ గా ఫిట్ గా కనిపించే అనన్య పాండే ఈ ఫోటోషూట్ లో మరింత అందంగా కనిపిస్తోంది. బ్లాక్ డెనిమ్స్ దానిపై బ్లాక్ కలర్ డిజైనర్ టాప్ ని ధరించి కిల్ చేస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం యువతరం సోషల్ మీడియాల్లో ఇది జోరుగా వైరల్ అయిపోతోంది.



### పవన్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా

# బత్తుల దంపతులు మహా యాగం




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** హిందువుల ఆరాధ్య దైవం కలియుగ శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించి మహా అపచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసినందుకు ప్రాయశ్చిత్తంగా ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా బత్తుల ఆధ్వర్యంలో "మహా యాగం" ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ స్వగ్రామమైన గాదరాడ స్వగృ హంలో వేద పండితుల ఆధ్వ ర్యంలో మహా యాగాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో టిటిడి పాలకవర్గం శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించి యావత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను ఘో రంగా దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహా అపచారానికి ప్రాయశ్చిత్తంగా జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాయశ్చిత్త యాత్రకు సంఘీభావంగా తమిళనాడుకు చెందిన వేదపండితుల ఆధ్వర్యంలో మహా యాగాన్ని బత్తుల దంపతులు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ రహదారి 216 నిర్మాణానికి అందరూ సహకరించండి

**జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్**

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :**



జాతీయ రహదారి 216 విస్తరణ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న అభ్యంతరాలు మరియు సున్నితమైన సమస్యలను సామ రస్య పూరిత శాంతియుత వాతా వరణంలో పరిష్కరిస్తూ నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రెవెన్యూ, జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని రోడ్డు అభివృద్ధి విస్తరణకు సంబంధించి పాశర్లపూడి గ్రామంలో చింతాలమ్మ గుడి, వంతెన, ప్రాంతాలలో రోడ్డు అభివృద్ధి, విస్తరణకు ఎంపిక చేసిన ప్రదేశాలను అధికారులు స్థానిక ప్రజానీకంతో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం బహుముఖ ప్రయోజనాలే లక్ష్యంగా చేపట్టిన అభివృద్ధి పనులకు స్థానిక ప్రజానీకం తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, జాతీయ రహదారుల పథక సంచాలకులు శ్రీనివాసరావు, ఏఈ వెంకటరమణ తాసిల్దార్ బి మృత్యుంజయరావు, డిప్యూటీ తాసిల్దార్ కె శరణ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

### పుత్రుడి జన్మదిన వేడుకలు వృద్ధాశ్రమంలో

# జరిపించిన తల్లిదండ్రులు



**కరప :విశ్వం వాయిస్ న్యూస్** కరప మండలం నడకుదురు గ్రామంలో ఉన్న జనావళి వృద్ధాశ్రమంలో పుత్రుడు జన్మదిన వేడుకలు వృద్దుల మధ్య జ్ఞాపకార్థంగా జరుపుకోవడం జరిగింది వివరాల్లోకెళ్తే ఓదురు గ్రామానికి చెందిన బుంగ రాజశేఖర్ దుర్గాదేవి దంపతుల ప్రథమ కుమారుడు కీర్తిశేషులు బుంగ తనీష్ మదన్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించాడు కుమారుని పుట్టినరోజును పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులందరికీ పళ్ళు మరియు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు స్నేహితులు తనీష్ మదన్ యొక్క జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# నియోజక వర్గ స్థాయి లో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ గేమ్స్‌లో విజేతలు వీరే

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**







ఉప్పలగుప్తం మండల గొల్లవిల్లి జడ్పీ హెచ్ ఎస్ స్కూల్ లో నియోజకవర్గ స్థాయి లో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ గేమ్స్ లో స్థానిక ఆదిత్య పాఠ శాల కామనగరువు విద్యార్థులు వివిధ క్రీడల విభాగం లో గెలిచి విజయకేతనం ఎగురవేసి జిల్లా స్థాయి పోటీలకు అర్హతను సాధించారు. బాలుర అండర్ -17 విభాగం లో ఎన్. బాలా మణికంఠ సాయి (వాలీబాల్), ఆర్. డానీ కుమార్ షాట్ పట్ మొదటి స్థానం లోను, ఏ . తనీష్ నాగ కుమార్ 100 మీటర్ల పరుగులో మొదటి స్థానం లో, మరియు లాంగ్ జంప్ నందు మూడవ స్థానం లో, కే. దిలీప్ కుమార్, పి . నిఖిల్ 800 మీటర్ల పరుగునందు రెండు మరియు మూడవ స్థానాలు పి . నితిన్ 400 మీటర్ల పరుగు నందు మొదటి స్థానం, ఎం.గణ శ్రీకర్ హైజంప్ నందు రెండవ స్థానం సాధించారు. బాలిక అండర్ 17 విభాగంలో వీ . మీనాక్షి వేదమయి షటిల్ బ్యాట్మింటన్ నందు మొదటి స్థానంలో , పి. బోనవర్ధిని ఖోఖో , బి. హర్షిత 800 మీటర్ల పరుగు నందు 3వ స్థానం , అండర్ 14 బాలుర విభాగంలో ఆర్ .షణ్ముఖ్ చెస్ 4వ స్థానం, వై. దయాసాగర్ మరియు ఏ .నయన్ శైలేష్ ఖో ఖో , పి డి కె వినయ్ కబడ్డీ, యూ ఎస్ వీ దిలీప్ యోగ నందు 2వ స్థానం పి . బి కార్తికేయ 100 మీటర్ల రన్ నందు 2వ స్థానం, టీ .గణేష్ 400 మీటర్ల రన్ నందు 2వ స్థానం అండర్ 14 బాలిక విభాగం లో డి . మౌనిక, ఎస్. సిరి కబడ్డీ, టీ . కార్తీక సూర్య యోగ 2వ స్థానం ఎమ్. వీ రమ్య శ్రీ షాట్ పట్ నందు 3వ స్థానం, జి. ఆరాధ్య 100 మీటర్స్ రన్ నందు 4వ స్థానంనకు అర్హత సాధించారు. ఎంపికైన విద్యార్థులందర్నీ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా . ఎన్ . శేషారెడ్డి , డైరెక్టర్ శృతి రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చలపతి రావు పాఠశాల ప్రిన్సిపాల్ బి. రామప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ జి.లక్ష్మి సుధ వ్యాయామ ఉపాధ్యా యులు, విజయ కృష్ణ,వెంకట శివ, రాఘవి, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

# స్టేట్ లెవెల్ పోటీలకు సెలెక్టయిన మోడరన్ హైస్కూల్ విద్యార్థులు




## నేషనల్ లెవెల్ కో-కో పోటీలకు ఎంపికైన మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థిని



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్** :మోడరన్ జి.ఆర్.సి. జూనియర్ కాలేజీలో బైపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న ఎన్.ఎస్. ఆర్.ఎస్.సాయిదేవి కో-కో ఆటలో నేషనల్ లెవెల్ కి సెలెక్ట్ అవ్వడం జరిగింది. అలానే మోడరన్ హైస్కూల్ లో చదువుతున్న కె.హర్ష,జి. రామదుర్గ ప్రసాద్ బాస్కెట్ బాల్ నందు ఐ.చైతన్య వాలిబాల్ నందు రాష్ట్ర స్థాయి పోటీలకు సెలెక్ట్ అయినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు తెలిపారు. ఈసందర్భంగా సెలెక్టయిన విద్యార్థులను అధినేత జి.వి.రావు, అకడమిక్ డైరెక్టర్స్ ఆర్. వీర్రాజు చౌదరి,ఆర్ ఉమాదేవి, హెడ్ మాస్టర్ ఎం.చిట్టిబాబు,మోడరన్ స్టాఫ్ అభినందించారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com